


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం | స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము | ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఆళ్ళగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర్ రెడ్డి గురువారం 03 ఫిబ్రవరి 2022 సంపుటి: 03 సంచిక: 152 పేజీలు: 4 వెల: రూ 3-00


# 'ఆత్మనిర్భర్ అర్థ్ వ్యవస్థ' పై బిజెపి శ్రేణులకు ప్రధాని దిశ నిర్దేశం




హైదరాబాద్ ఫిబ్రవరి 2 దేశవ్యాప్తంగా ఉన్న బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వయం సమృద్ధ ఆర్థిక వ్యవస్థ (ఆత్మనిర్భర్ అర్థ్ వ్యవస్థ)పై ప్రసంగించారు. వర్చువల్ పద్ధతిలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ నిన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ 2022-23 దేశం స్వయం సమృద్ధి సాధించడానికి ఎలా దోహదం చేస్తుందో వివరించారు. కేంద్ర బడ్జెట్ రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిందని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు వివరించారు. ఆత్మనిర్భర్ పునాదులతో నవభారత్ నిర్మాణానికి ఇది దోహదపడుతుందన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంపై కేంద్రం ప్రధానంగా దృష్టి సారించిందని వెల్లడించారు. భారత్ను స్వయంసమృద్ధ, ఆధునిక దేశంగా తీర్చిదిద్దడం అత్యంత కీలకమని, ఈ బడ్జెట్ నవభారత్ నిర్మాణానికి మార్గమని,.. కేంద్రం గత ఏడు సంవత్సరాలుగా తీసుకుంటున్న సరైన నిర్ణయాల వల్లే భారత ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ విస్తరిస్తోందని తెలిపారు. ఏడేళ్ల క్రితం భారత జీడీపీ రూ.లక్షా 10వేల కోట్లుగా ఉంటే.. ఇప్పుడు 2లక్షల 30వేల కోట్ల రూపాయలకు పెరిగింది. దేశ విదేశీ మారక నిల్వలు 200 నుంచి 630 బిలియన్ డాలర్లకు పెరిగాయి. ప్రభుత్వ సమర్థవంతమైన విధానాల వల్లే ఇది సాధ్యమైందని వివరించారు. బడ్జెట్ ప్రసంగం సందర్భంగా దేశ ఆర్థిక వ్యవస్థ ఆధునికత దిశగా నిరంతరం విస్తరిస్తోందని తెలిపారు. ప్రభుత్వ విధానాలన్నిటినీ నిర్మల సీతారామన్ సమగ్రంగా వివరించారని చెప్పారు. భారత దేశాన్ని ఆధునికత దిశగా నడిపించే అనేక ముఖ్యమైన అంశాలు ఈ బడ్జెట్‌లో ఉన్నాయన్నారు. ఈ బడ్జెట్‌ను అనేక రంగాలవారు ప్రశంసిస్తున్నారని చెప్పారు. గడచిన ఏడేళ్ళలో ప్రభుత్వం రూపొందించిన వివిధ విధానాలను విస్తరించడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ రూపొందినట్లు ప్రధాని నరేంద్ర మోదీ గారు వెల్లడించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం నుండి బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు శ్రీమతి డీకే అరుణ, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, బిజెపి శాసనసభాపక్ష నాయకులు రాజాసింగ్, శాసనసభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎంపీలు వివేక్ వెంకటస్వామి గరికపాటి మోహన్ రావు సీనియర్ నాయకులు రవీంద్ర నాయక్ స్వామిగౌడ్, మరియు బిజెపి రాష్ట్ర పదాధికారులు, ముఖ్య నాయకులు వర్చువల్ కార్యక్రమంలో పాల్గొని, ప్రధాని నరేంద్ర మోడీ సందేశాన్ని వీక్షించారు. తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని భారతీయ జనతా పార్టీ నేతలు, కార్యకర్తలకు అనేక విషయాలపై దిశానిర్దేశనం చేశారు. దేశ వ్యాప్తంగా వర్చువల్ రూపంలో జరిగిన ఈ కార్యక్రమం విజయవంతమైంది.

# అందులో ఆలస్యానికి తావు ఉండకూడదు: సీఎం జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లతో స్పందన వీడియో కాన్ఫరెన్స్ చేపట్టారు. కోవిడ్ నివారణ చర్యలు, ఇళ్ల పట్టాలు, జగనన్న కాలనీలు, సంపూర్ణ గృహహక్కులు, ఉపాధిహామీ, సుస్థిరాభివృద్ధిపై సీఎం జగన్ సమీక్ష చేపట్టారు. రబీలో పంట ఉత్పత్తుల సేకరణపై సీఎం జగన్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే..పీఆర్సీ అమలు సహా, ఉద్యోగులకోసం కొన్ని ప్రకటనలు చేశాంకోవిడ్ కారణంగా మరణించిన ఫ్రంట్‌లైన్ ఉద్యోగుల కుటుంబాల్లోని వారికి ఉద్యోగాలు ఇవ్వడంపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాంకారుణ్య నియామకాలు చేయమని చెప్పాం. యుద్ధ ప్రాతిపదికన వారికి కారుణ్య నియామకాలుఇవ్వాలిగ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న ఖాళీలను వినియోగించుకోవాలిఇతర విభాగాల్లో ఉద్యోగాలంటే ఆలస్యం జరిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి, అలాంటి సమస్యలు లేకుండా యుద్ధ ప్రాతిపదికన గ్రామ, వార్డు సచివాలయాల్లో ఇవ్వాలిజూన్ 30లోగా కారుణ్య నియామకాలు చేయాలిఅన్ని విభాగాలూ దీనిపై దృష్టిపెట్టాలిముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఉన్న పోస్టులను ప్రాధాన్యతగా తీసుకుని కారుణ్య నియామకాలు చేయాలిఇందులో ఆలస్యానికి తావు ఉండకూడదుజగనన్న స్మార్ట్‌టౌన్ షిప్స్‌లో 10శాతం స్థలాలను, 20 శాతం రిబేటుపై కేటాయించాంఎంఐజీ లే అవుట్స్‌లో వీరికి స్థలాలు ఇవ్వాలివారికి స్థలాలు కేటాయించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించాలిస్థలాలు కోరుతున్న ఉద్యోగుల పేర్లను రిజిస్ట్రేషన్ చేయాలి. దీనివల్ల డిమాండ్ తెలుస్తుందిమార్చి 5లోగా స్థలాలు కోరుతున్న ఉద్యోగుల పేర్లను రిజిస్ట్రేషన్‌చేయాలిఉద్యోగులే కాకుండా.. స్థలాలు కోరుతున్నవారి పేర్లను కూడా వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలిడిమాండ్‌ను బట్టి.. వెంటనే తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందిస్థల సేకరణకు వీలు ఉంటుందిసేకరించిన స్థలంలో 5శాతం స్థలాలను పెన్షనర్లకు రిజర్వ్ చేయాలిఅసెంబ్లీ నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవాలిగ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రొబేషన్ డిక్లేర్‌చేయాలిజూన్ 30 నాటికి ఇది ఈ ప్రక్రియ పూర్తి కావాలిజులై 1 నాటికి వారికి కొత్త జీతాలు అందాలిమిగిలిపోయిన 25శాతం ఉద్యోగులు ప్రొబేషన్ పరీక్షలను పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలిమార్చి మొదటి వారంలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్టుగా అధికారులు చెప్పారువారికి అవసరమైన శిక్షణ, సబ్జెక్టుపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు చెప్తున్నాంఅలాగే ఉద్యోగుల సర్వీసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచాంఉద్యోగులకు మంచి జరగాలని సర్వీసును పెంచాం. దీనికి సంబంధించిన చర్యలు కూడా తీసుకోవాలి.

# 'సంప్రదింపులతో సాధించుకోవాలి.. లేదంటే ఆ గ్యాప్ అలానే ఉంటుంది'



తాడేపల్లి: పదకొండవ పీఆర్సీపై అనేకసార్లు చర్చించిన తర్వాతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటన చేశారని ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగ సంక్షేమం) ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేను మొన్నటి వరకూ ఎన్జీవో అధ్యక్షుడిగా, జేఏసీ ఛైర్మన్‌గా ఉన్నాను. కొంత మంది ఉద్యోగ నాయకులు హెచ్‌ఆర్ఏ తగ్గిందని అంటున్నారు. దీనిపై ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వం దీనిపై కమిటీ కూడా వేసింది. నిన్న (మంగళవారం) జరిగిన సమావేశంలో మూడు విషయాలను పట్టుబడుతున్నారు. పాత శాలరీ ఇవ్వాలని, పీఆర్సీ రిపోర్ట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పెరిగిన జీతాలకు అనుగుణంగా కొత్త జీవో ప్రకారం నిన్న జీతాలు వేశారు. ఇప్పుడు మార్చడానికి వీల్లేదు. ఐఆర్ రికవరీ లేకుండా, హెచ్‌ఆర్ఏ పెంచాలని అడుగుతున్నారు. కానీ ఆ విషయాన్ని మంత్రుల కమిటీ వద్ద చర్చిస్తే బాగుండేది. కోవిడ్ వల్ల ఆర్థిక పరిస్థితి సరిగాలేక ఉద్యోగులు కోరిన మేర పీఆర్సీ ఇవ్వలేకపోతున్నాం. ఏది ఏమైనా జీతాలు పడ్డాయి కాబట్టి జీవోలు వెనక్కి తీసుకోలేము. ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిపై సంప్రదింపులతో సాదించుకోవాలి. లేదంటే ఆ గ్యాప్ అలానే ఉంటుంది. సమ్మె నోటీస్ ఇచ్చి ఆందోళనకు వెళ్తామని చెప్తున్నారు. అనేక సార్లు చర్చలకు ఆహ్వానించి మంత్రుల కమిటీ వేచి చూసింది. ఉద్యోగులు, ప్రభుత్వం వేరు వేరు కాదు. వారు మరోమారు ఆలోచన చేయాలి.సమ్మె వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతోంది. మా ఉద్యోగ మిత్రులను రిక్వెస్ట్ చేస్తున్నా చర్చలతో పరిష్కరించుకుందాం. కార్యాచరణ వాయిదా వేయాలని, చర్చలకు రావాలని కోరుతున్నా. ప్రస్తుత పరిస్థితులు ఇబ్బందికరంగా ఉన్నా ముఖ్యమంత్రి 23 శాతం ఫిట్‌మెంటు ఇచ్చారు. వచ్చిన జీతాల్లో ఎవరెవరికి ఎంత పెరిగిందో వాళ్ళకే తెలుసు. సామరస్యంతోనే సమస్యను పరిష్కరించుకోవాలి. ఉద్యోగులు ఒకేసారి విజయవాడ రావడం వల్ల కొంత అసౌకర్యం కలుగుతుంది. అసాంఘిక శక్తులు కూడా మన మధ్య దూరాన్ని పెంచే ప్రయత్నం చేయవచ్చు. కోవిడ్ వల్ల ఇబ్బంది ఉంది. 200 మంది కంటే ఎక్కువ గుమికూడి ఉండకూడదు. ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా కూడా ఉద్యోగులు ఆలోచించాలి అని ప్రభుత్వ సలహాదారు ఎన్. చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు.

# సమ్మెకు దిగి ఉద్యోగులు ఏం సాధిస్తారు?: సజ్జల



తాడేపల్లి: సమస్యల పరిష్కారానికి నేరుగా చర్చలు జరుపుదామని ఉద్యోగ సంఘాలకు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సమస్యలుంటే పాయింట్ల వారీగా చెప్పాలని.. మీరు చెప్పే వాటిని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు."సమ్మె అవసరం లేకుండా సమస్య పరిష్కారం చేద్దామని చెప్పాం. ఉద్యోగ సంఘాలు మూడు డిమాండ్లపైనే పట్టుబడుతున్నాయి. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం. సమస్యలను జఠిలం చేసుకోవద్దని చెప్పాం. కరోనా నేపథ్యంలో ఆందోళన వద్దని" సజ్జల విజ్ఞప్తి చేశారు. బల ప్రదర్శన చేద్దామని చూడ్డం సరికాదన్నారు. కొత్త పీఆర్సీతో ఎవ్వరి జీతాలు తగ్గలేదని.. ఉద్యమాలతో ఉద్యోగులకు నష్టం చేయవద్దని సజ్జల కోరారు. సమ్మెకు దిగి ఉద్యోగులు ఏం సాధిస్తారు?. ఉద్యోగుల కార్యాచరణను పక్కన పెట్టాలని చెప్పాం. సమ్మెకు వెళ్లకముందే రోడ్డు ఎక్కడం సరికాదని" సజ్జల రామకృష్ణారెడ్డి హితవు పలికారు.

# ఏపీ హైకోర్టులో ఆర్టీఐ కార్యకర్త దొరస్వామి పిటిషన్




అమరావతి: ఏపీ హైకోర్టులో ఆర్టీఐ కార్యకర్త దొరస్వామి పిటిషన్ వేశారు. ఆర్టీఐ కింద సమాచారం అడిగితే చిత్తూరు డీఎంహెచ్ఓ తనపై రౌడీషీటర్లతో దౌర్జన్యం, బెదిరింపులకు గురిచేస్తున్నారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. తనకు, తన కుటుంబసభ్యులకు చిత్తూరు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పిటిషనర్ తెలిపారు. తక్షణమే పిటిషనర్ ఇచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని చిత్తూరు జిల్లా ఎస్పీని హైకోర్టు ఆదేశించింది. విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.

# దేశంలో 167.29 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోసుల పంపిణీ

హైదరాబాద్: దేశంలో కోవిడ్ వ్యాప్తి నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్ పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకూ దేశంలో 167.29 కోట్ల వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేసినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన 24గంటల్లో 57లక్షల వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు. దేశంలో రికవరీ రేట్ 94.91 శాతంగంగా అధికారులు తెలిపారు. గడిచిన 24 గంటల్లలో కొత్తగా 1,61,386 కేసులు నమోదయ్యాయి. కాగా యాక్టివ్ కేసులసంఖ్య 16,21,603గా అధికారులు తెలిపారు. వీక్లీ పాజిటివిటీ శాతం 14.15గా అధికారులు తెలిపారు.



# టాలీవుడ్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ



హైదరాబాద్: టాలీవుడ్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. డ్రగ్స్ కేసుపై 2017లో రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిల్‌పై హైకోర్టు విచారణ జరిపింది. రాష్ట్ర ప్రభుత్వం ఈడీకి సహకరించడం లేదని పిటిషనర్ తరపు న్యాయవాది రచనారెడ్డి వాదించారు. కీలక వ్యక్తుల ప్రమేయం ఉన్న కేసులో రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సరిగా లేదని రచనారెడ్డి పేర్కొన్నారు. ఆన్‌లైన్ విచారణలో నేరుగా కోర్టుకు ఈడీ జేడీ అభిషేక్ గోయల్ వివరించారు. డ్రగ్స్ కేసులో డాక్యుమెంట్లు, వివరాలను ప్రభుత్వం ఇవ్వడం లేదని ఈడీ తెలిపింది. ఈడీ అడుగుతున్న డాక్యుమెంట్లు ఎక్సైజ్ శాఖ తమకు ఇవ్వడం లేదని కోర్టుకు జేడీ తెలిపారు. తమ వద్ద ఉన్న సమాచారమంతా ఈడీకి, కోర్టులకు ఇచ్చామని ప్రభుత్వ ప్రత్యేక జీపీ పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లు, ఇతర పూర్తి వివరాలు ఈడీకి అప్పగించాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దర్యాప్తు అధికారు లు సమర్పించిన రికార్డులన్నీ ఈడీకి ఇవ్వాలని ఆదేశించింది. ఈడీ దరఖాస్తు చేస్తే 15 రోజుల్లో వివరాలు ఇవ్వాలని విచారణ కోర్టులకు ఆదేశాలు జారీ చేసింది. డ్రగ్స్ కేసుకు సంబంధించినవారికాల్ డేటా రికార్డులను నెల రోజుల్లోఈడీకిఇవ్వాలనిఆదేశించింది.డ్రగ్స్ కేసులో రేవంత్‌రెడ్డి పిల్‌పై హైకోర్టు విచారణ ముగించింది .సీబీఐ, ఇతర దర్యాప్తు సంస్థలకు ఇవ్వాల్సిన అవసరం లేదని హైకోర్టు పేర్కొంది. తమ ఆదేశాలను అమలు చేయకపోతే తీవ్రంగా పరిగణిస్తామని ప్రభుత్వాన్ని హైకోర్టు హెచ్చరించింది.వివరాలుసమర్పించకపోతేతమను సంప్రదించవచ్చునని ఈడీకి హైకోర్టు సూచించింది. మాదకద్రవ్యాలు యువతపై తీవ్రం ప్రభావం చూపుతున్నాయని హైకోర్టు వ్యాఖ్యానించిం ది.

# ఆ ప్రస్తావనే లేదు.. జగన్ ఏం చేస్తున్నారు: పవన్

అమరావతి: పోలవరం ప్రాజెక్ట్ నిధుల సాధనలో ఎందుకింత అలసత్వమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. 28 మంది ఎంపీలతో వైసీపీ సాధించింది శూన్యమని ఆయన విమర్శించారు. జాతీయ ప్రాజెక్ట్ హోదా ఉన్న పోలవరానికి 2022-23 బడ్జెట్లో కేటాయింపులు కనిపించలేదన్నారు. 22మంది వైసీపీ లోక్?సభ సభ్యులు, ఆరుగురు వైసీపీ రాజ్యసభ సభ్యులు ఢిల్లీలో ఏం సాధించినట్లని నిలదీశారు.



ఈ పరిస్థితి చూస్తుంటే కేంద్ర ప్రభుత్వ పెద్దల వద్ద పోలవరం ప్రాజెక్ట్ గురించి కనీసం ప్రస్తావిస్తున్నారా లేదా అనే సందేహం వస్తోందని పవన్ అన్నారు. "ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ పర్యటన ప్రకటనల్లో మాత్రం పోలవరం గురించి అడిగాం అంటారు. కేంద్ర బడ్జెట్లో ఆ ప్రస్తావనే లేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరవాత కేంద్రం నుంచి పోలవరం ప్రాజెక్ట్ కోసం అందుకున్న నిధులు కేవలం రూ.5163.2 కోట్లు మాత్రమే. ఈ విధంగా అయితే పోలవరం ప్రాజెక్ట్ ఎప్పటికీ పూర్తవుతుంది?. యమునకు ఉప నదులైన కెన్-బెత్వా ప్రాజెక్ట్ కోసం రూ.44వేల కోట్లు ప్రతిపాదనలు ఈ బడ్జెట్లో ఉన్నాయి. అంటే కేంద్రం జలవనరుల రంగానికి సానుకూలంగా నిధులు ఇస్తోంది. అంటే వైసీపీ ప్రభుత్వం అలసత్వం కనిపిస్తోంది. పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే 30.7 లక్షల ఎకరాలకు సాగు అవసరాలు, 28 లక్షల మందికి తాగు అవసరాలు తీరుతాయి. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వైసీపీ ప్రభుత్వానికి, వైసీపీ ఎంపీలకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.47,725 కోట్ల మేరకు పెంచడానికి సాంకేతిక సలహా మండలి అంగీకరించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ నుంచి నిధులు తెచ్చుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోంది?. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేయాలనే సంకల్పం ఉన్నట్లు లేదు.

# సంపాదకీయం

గురువారం 03 ఫిబ్రవరి 2022

## బీజేపీ మెడకు పెగాసెస్

పార్లమెంట్లో వార్షిక బడ్జెట్ సమావేశాలకు రంగం సిద్ధమైన సమయంలో కేంద్ర సర్కారుకు పెగాసస్ అంశం గుదిబండగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బడ్జెట్ సెషన్‌కు ముందు.. ఐదు రాష్ట్రాల ఎన్నికల వేడిలో, పెగాసస్ వ్యవహారంపై దూమారం రేగుతోంది. ఇజ్రాయెల్ సంస్థ ఎన్ఎస్వో తయారుచేసిన పెగాసస్ స్పైవేర్‌తో రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖుల ఫోన్లను హ్యాక్ చేశారనే ఆరోపణలను అప్పట్లో మోదీ సర్కారు ఖండించగా.. సుప్రీంకోర్టు ముగ్గురు సభ్యులతో నిపుణుల కమిటీ వేసింది. మోదీ ప్రభుత్వం 2017లోనే పెగాసస్ స్పైవేర్‌ను ఇజ్రాయెల్ నుంచి కొనుగోలు చేసినట్టు న్యూయార్క్ టైమ్స్ లేటెస్ట్‌గా మరో కథనం ప్రచురించింది. అమెరికాకు చెందిన వార్తాపత్రిక న్యూయార్క్ టైమ్స్.. 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సైబర్ ఆయుధం కోసం జరుగుతున్న యుద్ధం' అనే శీర్షికతో రాసిన కథనంతో ఇప్పుడు భారత రాజకీయాలు వేడెక్కుతాయని భావిస్తున్నారు. ఢిల్లీ నుంచి లక్నో వరకు ఈ సమస్య ప్రతిధ్వనించగా.. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం దేశద్రోహానికి పాల్పడుతోందని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. పలువురు జర్నలిస్టులు, విపక్షాల నేతలకు సంబంధించిన మొబైల్ ఫోన్లను మోడీ సర్కారు ట్యాప్ చేస్తోందంటూ రెండేళ్ల క్రితం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇది ప్రజాస్వామ్య హక్కులకు, వ్యక్తుల ప్రైవసీకి భంగకరంగా మారిందని వారు ఆరోపిస్తున్నారు. ఈ కేసు కాస్తా సుప్రీంకోర్టు గడప తొక్కడంతో సుప్రీంకోర్టు ఇద్దరు సైబర్ నిపుణులను నియమించింది. వారు దీనిపై స్టడీ చేసి కోర్టుకు రాతపూర్వక నివేదికలను సమర్పించారు. ఆ రిపోర్టు ప్రకారం ప్రాథమికంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది వాస్తవమేనని వారు ధ్రువీకరించారు. ఆ ఇద్దరిలో ఒక సైబర్ నిపుణుడు ఏడు ఐ-ఫోన్లను పరిశీలించగా వాటిలో రెండు ఫోన్లు పెగాసస్ మాల్ వేర్ ద్వారా ట్యాప్ అయినట్లు తన ఫోరెన్సిక్ స్టడీలో తేలిందని సుప్రీం కోర్టుకు తెలియజేశారు. ఇక మరో సైబర్ నిపుణుడు ఆరు ఆండ్రాయిడ్ ఫోన్లపై స్టడీ చేయగా ఆ ఫోన్లు అన్నీ కూడా పెగాసస్ తో ఎఫెక్ట్ అయ్యాయని కోర్టుకు చెప్పారు. నాలుగు ఫోన్లలో పెగాసస్ తాలూకు ఇతర వెర్షన్స్ ప్రవేశించగా.... రెండు ఫోన్లలో పెగాసస్ ఒరిజినల్ వెర్షన్ తాలూకు వేర్వేరు వెర్షన్స్ ప్రవేశించాయని, ఆ ఆనవాళ్లు ఇప్పటికీ ఆ ఫోన్లలోనే ఉన్నాయంటూ అఫిడవిట్ సమర్పించారు. దీంతో కోర్టు ముందుకు కీలకమైన సమాచారం చేరినట్టయింది. ఇజ్రాయెల్ కు చెందిన ఓ ప్రైవేట్ కంపెనీ ఎన్ఎస్ఓ కు చెందిన పెగాసస్ ను ఇండియాలో ప్రతిపక్షాల సమాచారం తెలుసుకునేందుకు వాడుతున్నారని పలువురు నేతలు ఫిర్యాదులు చేశారు. రాహుల్ గాంధీ, ప్రశాంత్ కిషోర్ వంటి యాంటీ బీజేపీ వ్యక్తులే గాక ప్రభుత్వంలోని పలువురు బ్యూరోక్రాట్స్ ఫోన్లను కూడా ట్యాప్ చేశారని పలు మీడియా సంస్థలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో సైబర్ నిపుణులు కోర్టుకు వెల్లడించిన వివరాలతో బీజేపీ నేతలు ఈ బడ్జెట్ సమావేశాల సందర్భంగా తలనొప్పులు ఎదుర్కొనే అవకాశం ఉంది. 2019లో వాట్సాప్ ద్వారా పెగాసస్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వచ్చాయి. 100 మంది ప్రముఖ వ్యక్తుల గూఢచర్యం గురించి చర్చ జరిగింది, ఆ తర్వాత పెగాసస్ గూఢచర్యంపై పార్లమెంటులో చాలా దుమారం చెలరేగింది. పెగాసస్ కేసు జూలై 2021లో మళ్లీ తెరపైకి వచ్చింది'ది వైర్' పెగాసస్ స్కామ్‌ని తొలిసారి వెలుగులోకి తీసుకుని వచ్చింది. రాజకీయ ప్రత్యర్థులు, జర్నలిస్టులపైకి కొన్ని దేశాలు పెగాస్‌సను ప్రయోగిస్తున్నాయంటూ ఫార్‌బిడెన్ స్టోరీస్ అనే కన్సార్షియం ఆఫ్ న్యూస్ ఆర్గనైజేషన్స్ గ్రూప్.. పెగాసస్‌పై వరుస కథనాలు ప్రచురించింది. వీటి ఆధారంగా 'ది వైర్' భారత్‌లో కూడా ఈ వ్యవహారాన్ని వెలుగులోకి తెచ్చింది. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ సహా 300 మంది రాజకీయ నాయకులు, పాత్రికేయులు, మానవ హక్కుల కార్యకర్తలు, మాజీ న్యాయమూర్తులపై ఈ స్పైవేర్‌ను కేంద్రం వినియోగించినట్టు పేర్కొంది. ఈ అంశంపై ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపజేశాయి. పెగాసస్ ఒక నిఘా స్పైవేర్. దీనిని ఇజ్రాయెల్ సైబర్ సెక్యూరిటీ కంపెనీ ఎన్ఎస్వో తయారు చేసింది. అధీకృత ప్రభుత్వ ఏజెన్సీలకు మాత్రమే ఈ స్పైవేర్ విక్రయించినట్లు ఇజ్రాయిల్ చెబుతోంది. ఇది స్మార్ట్‌ఫోన్‌లో ఉంచినట్లయితే, హ్యాకర్ మైక్రోఫోన్, కెమెరా, ఆడియో సహా మెసేజ్‌లు, ఈ మెయిళ్ల సమాచారం పొందవచ్చు. పెగాసస్ లైసెన్స్ ఖరీదు సంవత్సరానికి రూ. 60 కోట్ల వరకు ఉంటుంది. 2016 డేటా ప్రకారం, 10 మందిని పర్యవేక్షించడానికి రూ. 9 కోట్లు ఖర్చు అవుతుంది. పెగాసస్ లైసెన్స్ సంవత్సరానికి 500 మందిని పర్యవేక్షించగలదు. దాదాపు 50 మందిని ఒకేసారి పర్యవేక్షించే అవకాశం ఇందులో ఉంటుంది. మరోవైపు.. ఎవరైనా వ్యక్తులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, దేశానికి వ్యతిరేకంగా కార్యకలాపాలు చేస్తున్నట్టు అనుమానం వస్తే వారి కదలికలపై నిఘా ఉంచడం, వారి ఫోన్లపై కన్నేసి ఉంచడం ప్రభుత్వానికి గల సార్వభౌమాధికారమే అవుతుందని, వారి వ్యక్తిగత హక్కులకు భంగం కలిగిస్తే అప్పుడు అభ్యంతరం తెలపాలన్న వాదనలు కూడా లేకపోలేదు. ఈ క్రమంలో కోర్టు ఏం చెప్తుంది... ప్రభుత్వం ఏం వివరణ ఇస్తుంది... ఆఖరుకు ఈ అంశం ఎటువైపు మళుతుందీ అన్నది వేచిచూడాలి.


# రబీలోనూ కౌలు రైతులకు అందని రుణాలు



ఏలూరు ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) రబీలోనూ కౌలురైతులకు రుణాలందని పరిస్థితి పశ్చిమగోదావరి జిల్లాలో నెలకొంది. ఇప్పటివరకు బ్యాంకులు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదు. దీంతో కౌలురైతులు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సి వస్తోంది. జిల్లాలో మూడు లక్షల మంది కౌలురైతులు ఉన్నారు. జిల్లా వ్యవసాయ సాగులో 75 శాతం కౌలు రైతులే చేస్తున్నారు. ఈ ఏడాది కౌలుకార్డుల అందజేత, రుణాల మంజూరులోనూ కౌలురైతులపై తీవ్ర వివక్ష కొనసాగింది. కేవలం 1.39 లక్షల మందికి మాత్రమే సాగుదారుని హక్కుపత్రాలు (కౌలుకార్డులు) మంజూరయ్యాయి. కార్డులున్న కౌలు రైతుల్లో కొందరికే రుణాలందాయి. ఈ ఏడాది మొత్తంలో ఇప్పటివరకు 43,525 మంది కౌలురైతులకు కేవలం రూ.197 కోట్లు రుణం మాత్రమే మంజూరయ్యాయి. మంజూరైన రుణాలు కూడా ఖరీఫ్‌లో ఇచ్చినవే. రబీలో ఇప్పటివరకు రుణాలు మంజూరు కాలేదు. ఎకరాకు రూ.30వేలకుపైగా కౌలురైతుకు పెట్టుబడి ఖర్చులవుతున్నాయి. బ్యాంకుల నుంచి రుణాలివ్వకపోవడంతో కౌలురైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు అప్పులు తేవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం జిల్లా వ్యవసాయ రుణ ప్రణాళికలో రూ.10 వేల కోట్లకుపైగా పంట రుణాలకు కేటాయించారు. అందులో కౌలురైతులకు ఇప్పటి వరకు ఇచ్చిన రుణాలు కేవలం రూ.197 కోట్లు మాత్రమే. నిబంధనల ప్రకారం సాగు చేసే రైతులకు పంట రుణాలు అందించాలి. భూయజమానులకు పంటేతర రుణాలివ్వాలి. బ్యాంకులు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయి. వాస్తవ సాగుదారుడైన కౌలురైతులకు కాకుండా భూయజమానులకు పంట రుణాలిస్తున్నాయి. 2011లో కౌలురైతులకు ప్రత్యేకంగా అప్పటి ప్రభుత్వం భూ అధీకృత సాగుదారుని చట్టం తెచ్చింది. భూయజమానితో సంబంధం లేకుండా కౌలు రుణఅర్హత కార్డులు మంజూరు చేసి పంట రుణాలు మంజూరు చేయాలని చట్టంలో పొందుపరిచారు. దీంతో కౌలురైతులకు సంబంధించిన రుణార్హత కార్డుల మంజూరు, బ్యాంకుల నుంచి రుణాల వితరణపై రైతుసంఘాలు పెద్దఎత్తున పోరాటం చేశాయి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక 2019 కౌలుచట్టంలో మార్పులు చేసింది. భూయజమాని అంగీకారంతోనే కౌలురైతులకు సాగుదారుని హక్కుపత్రాలు మంజూరు చేయాలని చట్టంలో చేర్చింది. దీంతో కౌలుదారులకు సాగుదారుని హక్కుపత్రాలు ఇచ్చేందుకు భూయజమానులు ససేమిరా అంటున్నారు. కౌలుకార్డు ఉంటేనే రైతుల పేర్లను ఈ-పంటలో నమోదు చేస్తున్నారు. అలా నమోదైన రైతులకు మాత్రమే పంట రుణాలు, నష్టపరిహారం, భీమా పరిహారం అందుతాయని ప్రభుత్వం తెలిపింది. చట్టం మార్పుతో సగం మంది కౌలురై?తులకు కూడా సాగుదారుని హక్కుపత్రాలు మంజూరు కాలేదు. దీంతో కౌలురైతులకు బ్యాంకు రుణాలతో పాటు దెబ్బతిన్న పంటలకు పరిహారమూ అందని పరిస్థితి నెలకొంది. ఈ పరిణామాలతో కౌలురైతులు వ్యవసాయం చేసేందుకు ఆసక్తి కనబరచడంలేదు.

**రద్దు రబీ...** రబీ దాదాపు రద్దయినట్లే కనిపిస్తోంది. జనవరి ముగిసినా సాగులో పురోగతి లేదు. పైగా వేసిన పంటలు ఎండుతున్నాయి. సాధారణంగా ఈ పాటికి రబీ పంటల సేద్యం ముమ్మరంగా సాగాలి. చిరుధాన్యాలు, పప్పులు, వాణిజ్య పంటల సాగుకు సమయం ముగిసింది. ఫిబ్రవరిలో అదపాదడపా సాగు తప్ప ఊపుగా సాగదు. చిరుధాన్యాల సాగు 8 శాతం తగ్గగా అందులో ప్రధానమైన మొక్కజొన్న 25 శాతం తగ్గింది. మొత్తంగా పప్పుధాన్యాల సాగు పర్వాలేదనిపి స్తుండగా వాటిలో పెసర 24 శాతం,మినుము23శాతం తగ్గింది. శనగ సాగు అంకెల్లోనే బాగుంది. కర్నూలు, కడప జిల్లాల్లో రబీ శనగ వేలాది హెక్టార్లలో ఎండి పోయిందని ప్రభుత్వమే ప్రకటించింది. వాణిజ్యపంటల్లో పొగాకు 18 శాతం, మిరప 46 శాతం తగ్గాయి. వర్షాభావం వలన మిరప సాగునిలిచిపోగాసాగైనచోటపొగమంచు, తెగుళ్లతో నష్టం వాటిల్లిం ది. నీటి వసతి ఉన్న దగ్గర వరి నాట్లకు కాస్తంత అవకాశం ఉంటుంది. మార్చి రెండో వారం వరకు అక్కడక్కడ వరి నాట్లు వేస్తారు. జనవరి ముగిసే సమయానికి సాగు కావాల్సిన దాంట్లో 2.38 లక్షల హెక్టార్ల మేర తక్కువ నమోదైంది. సాధారణ సాగులో 11శాతంలోటు. కాగా సాగయ్యాయంటున్న పంటల్లో చాలా మట్టుకు ఎండిపోయాయి. ప్రధానంగాఖరీఫ్‌నుంచి తీవ్ర కరువు కొనసాగుతున్న రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, విజయనగరం జిల్లాల్లో కాస్తోకూస్తో రైతులు సాగు చేసిన పంటలు సైతం వర్షాభావం,నీటి ఎద్దడి వలన అస్సలు చేతికి రాలేదు. దీంతో రైతులు ఒకటికి రెండు సార్లు విత్తనాలేశారు. ఈ విధంగా సాగైన విస్తీర్ణాన్ని వ్యవసాయశాఖలెక్కగట్టడంతోకాగితాలపైఅంకెల్లో సేద్యం పెరిగిం దనిపిస్తోంది. వాస్తవానికి చాలా చోట్ల పంటల ఎదుగుదల లేదు. వ్యవసాయశాఖ సమాచారం ప్రకారం అన్ని పంటలూ కలుపుకొని ఇప్పటికి 22.36 లక్షల హెక్టార్లలో సాగు కావాల్సి ఉండగా 19.98 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. నిరుడు ఇదే సమయానికి 22.87 లక్షల హెక్టార్లలో సేద్యం జరిగింది. ఆహారధాన్యాలు 19.47 లక్షల హెక్టార్లకు 18.05 లక్షల హెక్టార్లలో సాగయ్యాయి. ఆహార పంటల సాగులో ఏడు శాతం లోటు కొనసాగుతోంది. వరి ఇప్పటి వరకు సాగుకావాల్సినదాంట్లో 1.23 లక్షల హెక్టార్ల మేర తగ్గింది. నెల్లూరు జిల్లాలో ఈ మారు వరి బాగా తగ్గింది. కరువు, పెన్నా డెల్టాలో నీటి ఎద్దడి వలన వరి నాట్లు స్తంభించాయి. గోదావరి డెల్టాలో తప్ప తతిమ్మా చోట్ల ఎక్కడా వరి సాగు ఆశాజనకంగా లేదు.

# పవన్ సైలెంట్ వెనుక....



ఏలూరు, ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) రాజకీయ నాయకుడు ఎప్పుడైనా ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ ఉండాలి. వాటిని వదిలి పెట్టకుండా వెంటపడుతుంటేనే నాయకత్వంపై నమ్మకం కలుగుతుంది. ఆ నమ్మకం పొందే ప్రయత్నాన్ని పవన్ కల్యాణ్ ఎప్పుడూ చేయరు. తనకు తోచినప్పుడే ఆయనకు బయటకు వస్తారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సరైన సమయంలో అందుబాటులో ఉండరు. అదే ఆయనకు మైనస్ పాయింట్ అంటారు. మొన్నటి వరకూ గుడివాడలో కొడాలి నాని క్యాసినో వ్యవహారం ఏపీని ఒక ఊపు ఊపింది. కానీ జనసేనాని మాత్రం ఈ విషయంలో పెదవి విప్పలేదు. సరే... దాని విషయం పక్కన పెడితే కొత్త జిల్లాల ఏర్పాటుపై నోటిఫికేషన్ వచ్చింది. కొన్ని జిల్లాల్లో ప్రజలు అసంతృప్తితో రోడ్డుపైకి వచ్చారు. మదనపల్లె, హిందూపురం, రాజంపేట, చీరాల, నరసాపురం వంటి ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేసి బంద్ ను నిర్వహించారు. కానీ పవన్ కల్యాణ్ నుంచి కొత్త జిల్లాలపై ఎటువంటి స్పందన రాలేదు. ప్రభుత్వం అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చని నెలరోజుల సమయం ఇచ్చింది. అయినా పవన్ కల్యాణ్ జిల్లా నేతలతో చర్చించి కొత్త జిల్లాల ఏర్పాటులో సమస్యలపై చర్చించలేదు. దానిని వదిలేశారు. మరోవైపు వంగవీటి రాధా పేరు పెట్టాలని, పవన్ స్పందించాలని ఆయన సామాజికవర్గం నుంచి వత్తిడి వస్తుంది. అయినా పవన్ దానిని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇక మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులు ఆందోళనలో ఉన్నారు. వారు ఏ రాజకీయ పార్టీ సహకారాన్ని ఆశించకపోయినా అన్ని పార్టీల నేతలు వారికి మద్దతు తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుంచి వారు సమ్మెకు వెళుతున్నారు. కానీ పవన్ కల్యాణ్ మాత్రం నేరుగా స్పందించలేదు. వారికి సంఘీభావం కూడా తెలపలేదు. పదమూడు లక్షల మంది ఉన్న ఉద్యోగులు, పింఛనుదారులను పవన్ లైట్ గా తీసుకున్నారన్న విమర్శలు విన్పిస్తున్నాయి. పవన్ చివరకు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ, సినిమా టిక్కెట్ల ధరల తగ్గింపుపైనే మాట్లాడారు. అంతకు మించి మిగిలిన ప్రధాన సమస్యలపై జనసేనాని స్పందించకపోవడం పార్టీలోనే చర్చనీయాంశంగా మారింది.

# భారీగా పెరిగిన మిర్చి



గుంటూరు, ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) గుంటూరు మిర్చి యార్డులో ధరలు భారీగా పెరిగాయి. ప్రతి వెరైటీకి క్వింటాలు రూ.2 వేల నుంచి రూ. 3 వేల వరకు పెరుగుదల నమోదైంది. సోమవారం 1,06,181 టిక్కిలు రాగా, 90,581 క్వింటాలు అమ్ముడుపో యాయి. పాత నిల్వలతో కలిపి 64,990 టిక్కిలు ఇంకా నిల్వ ఉన్నాయి. నాన్ ఎసి కామన్ వెరైటీకి క్వింటాలు గరిష్టంగా రూ.18 వేలు ధర పలికింది. నాన్ ఎసి స్పెషల్ వెరైటీకి సగటు ధర రూ.18,200 వచ్చింది. ఎసి కామన్ వెరైటీ గరిష్ట ధర రూ.17 వేలు ఉండగా, ఎసి స్పెషల్ వెరైటీకి రూ.17,500 వరకు ధర లభించింది. ప్రస్తుత ధరలతో పోలిస్తే గతవారం ప్రతి వెరైటీకి రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు తక్కువగా ధర నమోదైంది. వివిధ జిల్లాల నుంచి కొత్త సరుకు యార్డుకు వస్తోంది. బెంగళూరు ప్రాంతానికి చెందిన 2043 బేడిగ రకం మిర్చి ధర క్వింటాలుకు గరిష్టంగా రూ.22 వేల వరకు పలికిందని వ్యాపారులు తెలిపారు. మిర్చిలో అత్యధిక డిమాండ్ ఉన్న తేజ, బాడిగ రకాలు రాష్ట్రంలో పండిన వాటికి మాత్రం క్వింటాలు రూ.18,500 వరకు పలికినట్టు వ్యాపార వర్గాలు తెలిపాయి. గత ఏడాది పండిన సరుకు ఇప్పటికీ కోల్డ్ స్టోరేజీల్లో పది లక్షల టిక్కిల వరకు ఇంకా ఉంది. తామర తెగులు తట్టుకుని నిలదొక్కుకున్న మిర్చి వెరైటీలు కూడా యార్డుకు వచ్చాయి. రాష్ట్రంలో ఈ ఏడాది మిర్చి తామర తెగులు వల్ల 70 శాతం విస్తీర్ణంలో పంట దెబ్బతినడంతో ధరలు మరింత పెరుగుతాయని భావిస్తున్నారు

# ఆళ్ల నానికి ఎందుకిలా



విజయవాడ, ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్ వైసీపీ లో ముగ్గురు నానిలు ఉన్నారు. మంత్రివర్గంలోనూ వీరి ముగ్గురికి జగన్ ప్రధాన శాఖలను కేటాయించారు. ఏలూరు నుంచి గెలిచిన ఆళ్ల నాని, గుడివాడ నుంచి గెలిచిన కొడాలి నాని, మచిలీపట్నం నుంచి గెలిచిన పేర్ని నానిలు మంత్రివర్గంలోనే కాకుండా పార్టీ పరంగా కూడా ప్రధాన భూమికను పోషించాల్సి ఉంటుంది. వీరిలో ఆళ్లనాని, పేర్ని నాని కాపు సామాజికవర్గం కాగా, కొడాలి నాని కమ్మ సామాజికవర్గం. ముగ్గురూ పార్టీకి, ప్రభుత్వానికి ఉపయోగపడతారన్న లెక్కలు వేసి మరీ జగన్ తన కేబినెట్ లో తీసుకున్నారు. అయితే ఈ ముగ్గురిలో పేర్ని నాని, కొడాలి నాని యాక్టివ్ గానే ఉన్నారు. యాక్టివ్ అనే కంటే హైపర్ యాక్టివ్ అనడం బెటరేమో. వీరిద్దరూ జగన పైనా, ప్రభుత్వంపైన ఎవరూ విమర్శలు చేసినా వెంటనే విరుచుకుపడతారు. కానీ ఆళ్ల నాని మాత్రం కాస్త వివాదాలకు దూరంగానే ఉంటారు. ఆళ్లనానికి సౌమ్యుడనే పేరుంది. ఆయన కీలకమైన వైద్య ఆరోగ్య శాఖను పర్యవేక్షిస్తున్నారు. కరోనా కేసులు పెరుగుతున్నా ఆయన ఇన్ వాల్వ్ మెంట్ అంతంత మాత్రమేనని చెప్పాలి. ఇప్పుడు వైద్య ఆరోగ్య శాఖ సమ్మెలోకి వెళతామని ప్రకటించినా ఆళ్ల నాని పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. ముఖ్యమంత్రి జగన్ నిర్వహించే సమీక్షలకు హాజరుకావడం మినహా ఆళ్ల నాని అన్నింటికి దూరంగానే ఉంటూ వస్తున్నారు. తన సొంత నియోజకవర్గమైన ఏలూరులోనూ ప్రజలకు అందుబాటులో ఉండరన్న విమర్శలున్నాయి. పార్టీ కార్యక్రమాలను, ప్రభుత్వ కార్యక్రమాలలో ఆయన తక్కువగానే కన్పిస్తారు. ప్రచారం ఎక్కువగా ఇష్టపడకపోయినా కనీసం పార్టీ కోసమైనా ఆయన ప్రజల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఆయన రావడం లేదు. నిజానికి ఆళ్ల నానికి 2014 ఎన్నికల్లో ఓటమి పాలయినా ఎమ్మెల్సీ పదవి జగన్ ఇచ్చి గౌరవించారు. ఆళ్లనానికి జగన్ అంతగా ప్రాధాన్యత ఇచ్చారు. మంత్రిగా రాష్ట్రాన్ని తీసి పక్కన పెడితే తన జిల్లాలోనైనా పార్టీని బలోపేతం చేయాల్సిన బాధ్యత ఆళ్ల నాని పై ఉంది. కానీ జిల్లాలో పార్టీ రోజురోజుకూ బలహీనం అవుతున్నా ఆయన పట్టించుకోవడం లేదు. స్థానికసంస్థల ఎన్నికల ఫలితాల్లో ఈ విషయం స్పష్టంగా తెలిసాన ఆళ్ల నాని మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఉపాధ్యాయులు ముందస్తు అరెస్ట్

### చలో విజయవాడ కార్యమానికి ఖాకీ అడ్డంకులు

### ఉదయం 4 గంటలకే ఉపాధ్యాయుల ఇంటి ముందుకు పోలీసులు

నెల్లూరు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పిఆర్సి చీకటి జీవోలను నిరశిస్తూ రాష్ట్ర పిఆర్సి సాధన సమితి 3వ తేదీన చలో విజయవాడకు పిలుపునిచ్చింది. అయితే చలో విజయవాడ కార్యక్రమానికి ఒక్కరోజు ముందుగానే ఖాకీ అడ్డంకులు మొదలయ్యాయి. కార్యక్రమాన్ని భగ్నం చేసే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ సంఘాల నేతలను ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. అదే క్రమంలో వాకాడు మండల పోలీసులు ఎస్ఐ రఘునాథ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల నేతలను అరెస్టు చేశారు. ఉదయం నాలుగు గంటలకే ఉపాధ్యాయుల ఇంటి వద్దకు వెళ్లి నిద్రలేపి మరీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారిలో ముందుగా యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఇంగిలాల మస్తానయ్య, బీటీఏ వాకాడు మండల అధ్యక్షుడు బాబులను పోలేస్టేషన్ లో ఉంచి మిగిలిన వారికోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ విధానాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇంగిలాల మస్తానయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. గౌరవప్రదమైన ఉపాధ్యాయులని కూడా చూడకుండా నేరం చేసిన వారిలా నాలుగు గంటలకే ఇంటి ముందు పోలీసులు జీబుతో ఉండటాన్ని ఆయన తప్పుబట్టారు. తమ హక్కులకు పోలీసులు భంగం కలిగిస్తున్నారని ఆరోపించారు. అరెస్టుల పేరుతో తమను పోలీస్టేషన్లో ఉంచితే ఈరోజు జరగాల్సిన తమ పాఠశాలలు మూతపడతాయని, తద్వారా విద్యార్థులు ఒక్కరోజు విద్యాబోధనకు దూరమవుతారని, దానికి పోలీసులే కారణమవుతారని పేర్కొన్నారు.

# కిసాన్ సమ్మాన్ నిధులు పెంపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్)వ్యవసాయం దాని అనుబంధ రంగాలపై బడ్జెట్‌లో స్వల్పంగా పెంచింది మోడీ సర్కర్. 2021-22 సంవత్సరంలో రూ.1,47,764 కోట్లు ఉండగా.. ఈ ఏడాది రూ.1,51,521 కోట్లకు పెంచారు. మరోవైపు, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి బడ్జెట్ కేటాయింపులో స్వల్ప పెరుగుదల కనిపించింది. దీని కోసం 2021-22లో 65000 కోట్లు కేటాయించగా, 2022-2023కి రూ.68000 కోట్లకు పెంచారు. మరోవైపు ఫసల్ బీమా పథకానికి రూ.15500 కోట్లు కేటాయించారు. ఎరువులకు సబ్సిడీగా 2022-23లో రూ.105222 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో రైతులకు చౌకగా ఎరువులు అందే మార్గం సుగమమవుతుంది. ఈ ఏడాది కూడా ఈ సొమ్మును నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించలేదు. అంటే ఎరువుల కంపెనీలకు ఈ మొత్తం సబ్సిడీ ఇవ్వనుంది. 2020-21 సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల కోసం బడ్జెట్ రూ. 134420 కోట్లు. ఇప్పుడు ప్రభుత్వం 2022-23లో వ్యవసాయానికి రూ.1,51,521 కోట్లు ఖర్చు చేయాలని అంచనా వేసింది. కాగా, 2013-14 సంవత్సరంలో వ్యవసాయ శాఖకు బడ్జెట్‌లో రూ.21,933.50 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పుడు దానికంటే మూడు రెట్లు ఎక్కువ డబ్బు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ అవుతోంది. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద మొదటి బడ్జెట్ కేటాయింపు రూ.75000 కోట్లు. కానీ 2021-2022 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.10 వేల కోట్లు తగ్గించి రూ.65000 కోట్లకు చేర్చింది. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించారు. అయితే, ఈ తగ్గింపు ఎటువంటి తేడాను కలిగించలేదు. ఎందుకంటే పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 75,000 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదు.



# ఇంకా 1872 గ్రామాలకు బస్సు సౌకర్యం నిల్

తిరుపతి, ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) గ్రామీణ ప్రాంత జనాభా అత్యధిక శాతం ఉన్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రానికి ప్రజా రవాణా వ్యవస్థ అత్యంత కీలకం. రాష్ట్రంలో ఆర్టీసీ రోజూ 3,771 రూట్లలో బస్సుల్ని తిప్పుతూ 74 లక్షల మందిని గమ్యస్థానాలకు చేర్చుతోంది. అయితే ఇంకా 1872 గ్రామాలకు ఆ అదృష్టం లేదు. ఆ గ్రామాల ప్రజలు ఎక్కడికెళ్లాలన్నా ప్రైవేటు వాహనాలే దిక్కు. 8,123 గ్రామాలకు మాత్రమే బస్సుల్ని తిప్పుతున్నట్లు ఆర్టీసీ అధికారికంగా పేర్కొంది. అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి ఆక్యుపెన్సీ రేషియో పెంచుకోవాలని పలు సలహా సంస్థలు సూచిస్తున్నా.. ఆర్టీసీకి మాత్రం పట్టడం లేదు. ప్రస్తుతం ఆర్టీసీ ఆక్యుపెన్సీ శాతం 78.1గా ఉండగా.. దీనిని 85 శాతంకు పెంచితేనే నష్టాల నుంచి గట్టెక్కవచ్చని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రతినిధుల బృందం సూచించింది.అయితే మన రాష్ట్రంలో ఇంకా 3,669 గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం రాష్ట్ర సర్కారు నిర్లిప్తతకు అద్దంపడుతోంది. బస్సు ముఖం చూడని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించడం పూర్తిగా మానేసిన ప్రభుత్వం, చాలా రూట్లలో నడుస్తున్న బస్సుల్ని కూడా అర్ధాంతరంగా నిలిపేయడంతో లక్షలాది మంది ఆటోలు, ఇతర వాహనాల్ని ఆశ్రయిస్తూ ప్రమాదాల బారిన పడడంతో పాటు వారి జేబులకు చిల్లుపడుతోంది.సీఎం చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరులోని చాలా గ్రామాలకు బస్సు సౌకర్యం లేదు. బంగారుపాళ్యం, అరగొండ, తవణంపల్లెలకు ఆర్టీసీ బస్సులు లేక ఆటోల్ని ఆశ్రయిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నామని ఆ గ్రామాల ప్రజలు గతేడాది సీఎం చంద్రబాబుకు ఏకరువు పెట్టినా బస్సు భాగ్యం దక్కలేదు.రవాణా మంత్రి సొంత జిల్లా శ్రీకాకుళంలో కవిటి, కంచిలి మండలాల్లో శ్రీరాంపురం, కత్తివరం, మకరాపురం, సాలినపుట్టగ గ్రామాలకు చెందిన పలువురు డయాలసిస్ కోసం తరచూ శ్రీకాకుళం వెళ్లాల్సిఉంటుంది. అయితే ఆ గ్రామాలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆ గ్రామాల నుంచి ఎన్‌హెచ్?16కు చేరాలంటే 5 కి.మీ నడిచివెళ్లాల్సిందే.ఇక తమ గ్రామాలకు బస్సులు రావడం లేదని రోజూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా సర్కారుకు చీమకుట్టినట్లైనా లేదుమారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం కోసం పల్లె వెలుగు స్థానంలో తెలుగు వెలుగు బస్సులు ప్రవేశపెట్టారు. ఆదాయం ముఖ్యం కాదని, ప్రజా రవాణా ముఖ్యమని చెప్పిన ఆర్టీసీ ఇప్పుడు గ్రామాలకు బస్సు సర్వీసులు నిలిపేస్తోంది. దీంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరీక్షల సమయంలో ఆర్టీసీ బస్సులు ఎంతో అవసరం కాగా.. చెప్పాపెట్టకుండా చాలా గ్రామాలకు సర్వీసులు ఆపేస్తున్నారు. మారుమూల గ్రామాలకు బస్సులు నడిపేందుకు ఏటా గ్రాంట్ల రూపంలో నిధులు విడుదలవుతున్నా.. ఆర్టీసీ మాత్రం బస్సుల్ని తిప్పేందుకు సుముఖత చూపడం లేదు. మరుగుదొడ్లు అందుబాటులో లేక మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. హైవేలపై రెస్ట్ రూంలు ఏర్పాటుకు ఇటు ప్రభుత్వం కానీ, అటు ప్రైవేటు ఆపరేటర్లు కానీ ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. ముఖ్యంగా ఉత్తరాంధ్ర నుంచి వచ్చే ప్రయాణికులు మరుగుదొడ్లు లేక నానా యాతనలు పడుతున్నారు. బస్ కాంప్లెక్స్‌ల్లో మరుగుదొడ్లు వాడితే రూ.5 చెల్లించాల్సి వస్తోంది. దూర ప్రాంతాలకు వెళ్లే వారు మార్గ మధ్యంలో మరుగుదొడ్ల కోసం ఖర్చుచేయాల్సి వస్తోంది.రాష్ట్రంలో 427 బస్టాండ్లుంటే, సగానికి పైగా బస్టాండ్లలో కనీస సౌకర్యాలు లేవు. జిల్లా కేంద్రాల్లోని బస్టాండ్లు అధ్వాన్నంగా మారాయి. వర్షం పడితే శ్రీకాకుళం బస్టాండ్ మొత్తం నీట మునిగిపోతోంది. రెండేళ్ల క్రితం జిల్లా కేంద్రాలు, ప్రధాన బస్టాండ్లలో చేపట్టిన పనులు నామినేషన్‌కు అప్పగించి ఉన్నతాధికారులు కమిషన్లు కొట్టేశారు. నాసిరకంగా పనులు చేయడంతో అవి అధ్వాన్నంగా మారాయి. పలు జిల్లాలో టీవీలు పాడయ్యాయి. ప్రయాణికులు కూర్చునేందుకు ఏర్పాటు చేసిన ఇనుప కుర్చీలు తుప్పు పట్టాయి. ఆర్టీసీ బస్సుల్లో కనీసం ప్రథమ చికిత్స పెట్టెలు కూడా లేదు.

# మియవాకి పద్ధతితో మొక్కలు నాటిన డీజీపీ

గుంటూరు ఆరవ పటాలం లో మియవాకి పద్ధతిలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని డీజీపీ గౌతం సవాంగ్ బుధవారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి సుచరిత వర్చువల్ ద్వారా పాల్గొన్నారు. డెవలప్మెంట్ ఆఫ్ అర్బన్ ఫారెస్ట్ లో భాగంగా రాష్ట్రం లోని అన్ని పోలీస్ బెటాలియన్ లలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మొత్తం ఎనిమిది బెటాలియన్ లలోని 15.35 ఎకరాల్లో 19,774 చెట్ల నాటే కార్యక్రమం చేపట్టారు. మియవాకి పద్ధతిలో మొక్కలు నాటె కొత్త ప్రయోగం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తక్కువ విస్తీర్ణంలో ఈ ప్రయోగాత్మక కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టడం జరిగింది.డీజీపీ మాట్లాడుతూ మియావకి విధానం ద్వారా మూడు సంవత్సరాల పాటు చెట్లను సంరక్షించాలి. తరువాతఅనంతరంఒక్కచక్కటివృక్షసంపదగామారుతుంది. అటవిశా ఖ అధికారుల ద్వారా భూసార పరీక్షలు అనంతరం ఈ మియవకి పద్ధతి ద్వారా చెట్లను నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు.

# విద్యార్ధి ఆత్మహత్య

అనంతపురం అనంతపురం ఎస్ కె యూనివర్సిటీ పూర్వ విద్యార్థి కుంటి మద్ది గ్రామానికి చెందిన సాయి. సంవత్సరాల తరబడి ఉద్యోగానికి ప్రిపేర్ అవుతూ నోటిఫికేషన్స్ విడుదల కాకపోవడంతో మనస్థాపం చెంది కందుకూరు రోడ్డు తన రూమ్ లోనే ఉరివేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు నిమిత్తం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు సమాచారం..

# ప్రజల చెవుల్లో పువ్వులు పెడుతున్న ఎమ్మెల్యే

నర్సాపురం నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు నర్సాపురం నియోజకవర్గ ప్రజల చెవుల్లో పెద్ద పువ్వు పెట్టి నిలువునా నరసాపురం నియోజకవర్గాన్ని భవిష్యత్తుని నట్టేట ముంచి మోసం చేసిన సందర్భం అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్ భీమవరం తరలి పోయిందని నరసాపురం ప్రజలు ఆవేదనతో బాధతో నరసాపురం విధంగా తగలబడి పోతుంటే శాసనసభ్యులు దర్జాగా పార్టీ కప్ కమిటీలు వేసే హడావిడిలో ఉండటం ఎంతో బాధాకరంగా ఉందని. అంతా పిచ్చనా కొడుకుల్లాగ నర్సాపురం ప్రజలు ఆయన దృష్టిలో ఉన్నారని మాధవ నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాసన సభ్యులు జూలూరి ప్రసాద్ రాజు వందల కోట్లకు అమ్ముడుపోయారని ప్రజలందరూ చెప్పుకుంటున్నారని అన్నారు. ముఖ్యంగా నరసాపురం నియోజకవర్గ ప్రజలందరికీ ఒకటే విన్నవించుకుంటున్నాము అని ప్రజల భవిష్యత్తు కష్టాల్లో ఉందని. పార్టీలకు కులాలకు అతీతంగా రేపు నర్సాపురం నియోజకవర్గంలో ప్రజలు ఒక ర్యాలీగా తరలి వెళ్లి సబ్ కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చి అనంతరం శాసనసభ్యులు గృహానికి వెళ్లి ఆయనను కూడా ఎందుకు ఇలా మోసం చేశారు అని మనం ప్రశ్నిద్దాం అని. అనంతరం సెంటర్లో ధర్నా నిర్వహించాలని భవిష్యత్తు ప్రణాళిక ప్రకారం ఉద్యమ బాటలో ముందుకు వెళ్దామని అన్నారు.

# రైల్వే జోన్ కు నిధులు మంజూరు చేయాలి

విశాఖపట్నం దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు నిధులు మంజూరు చేయాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఉత్తరాంధ్రకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ విశాఖ రైల్వే స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.అల్లిపురం సిపిఐ కా ర్యాలయం నుండి ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం రైల్వే స్టేషన్ ప్రధాన ద్వారం ఎదుట కేంద్రానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ బడ్జెట్లో రైల్వే కు సంబంధించి ఆంధ్ర రాష్ట్రానికి మొండి చేయి చూపించారని అన్నారు. అదేవిధంగా విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఓఎస్డీగా ఆఫీసర్ ని పెట్టి మూడేళ్లు అవుతున్నా? ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నారని విమర్శించారు. బడ్జెట్ ద్వారా మధ్యతరగతి మరియు పేదలకు తీవ్ర నిరాశ కలిగించింది అని తెలిపారు.విద్యకు, వైద్యానికి కూడా సరైన కేటాయింపులు లేవని పేర్కొన్నారు.రైల్వే జోన్ సాధన కు సంబంధించి త్వరలో కలిసొచ్చిన పార్టీలతో చర్చించి ఉద్యమం చేస్తామని తెలిపారు.

# రోజా బ్యాడ్ లక్... చెవిరెడ్డి సీటీ బజాయించినట్లే?

తిరుపతి, ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) నిజమో కాదు తెలియదు. కొత్త జిల్లాల ఏర్పాటు కొందరికి రాజకీయంగా ఇబ్బందిగానూ, మరికొందరికి అనుకూలంగా మారిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. పదమూడు జిల్లాలున్న ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి జగన్ 26 జిల్లాలుగా మార్చారు. ఉగాది నుంచి కొత్త జిల్లాల ఏర్పాటు షురూ అవుతుందని చెబుతున్నారు. అంతవరకూ బాగానే ఉంది. ఏ ప్రాంతం ఏ జిల్లా అన్నది పక్కన పెడితే ఇప్పుడు మంత్రి పదవుల విషయంలో కొందరు ఇబ్బంది ఎదుర్కొనక తప్పేలా లేదు. ఉగాదికి మంత్రి వర్గ విస్తరణ ఉండొచ్చంటున్నారు. జగన్ మంత్రి వర్గ విస్తరణకు ఉగాది ముహూర్తం పెట్టుకున్నారట. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత చేస్తే మాత్రం చిత్తూరు జిల్లాలో వైసీపీ సీనియర్ నేత రోజాకు ఈసారి కూడా మంత్రి పదవి దక్కే అవకాశం లేదు. కొత్తగా ఏర్పడిన చిత్తూరు జిల్లాలో ఇప్పుడు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి వచ్చి పడ్డారు. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గాన్ని చిత్తూరు జిల్లాలో చేర్చారు. పెద్దిరెడ్డిని మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశాలు లేవు. ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పుంగనూరు, పలమనేరు, నగరి, జీడీ నెల్లూరు, పూతలపట్టు, కుప్పం నియోజకవర్గాలున్నాయి. అయితే అదే సమయంలో చిత్తూరు జిల్లాలో ఉన్న చంద్రగిరి నియోజకవర్గాన్ని తిరుపతి కేంద్రంగా కొత్తగా ఏర్పడే శ్రీ బాలాజీ జిల్లాలో చేర్చారు. ప్రస్తుతం చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న చంద్రగిరి నియోజకవర్గం శ్రీబాలాజీ జిల్లాలోకి వచ్చి చేరింది. శ్రీబాలాజీ జిల్లాలో తిరుపతి, శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు, వెంకటగిరి, చంద్రగిరి నియోజకవర్గాలున్నాయి. దీంతో ఇక్కడ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఎదురులేకుండా పోయింది. వచ్చే మంత్రి వర్గ విస్తరణలో జగన్ జిల్లాల వారీగా మంత్రుల కేటాయించేందుకు సిద్ధమయినా రోజాకు ఇబ్బంది. అక్కడ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉండటంతో ఆమెకు అవకాశాలు తక్కువ అదే సమయంలో శ్రీబాలాజీ జిల్లా నుంచి చెవిరెడ్డికి పెద్దగా పోటీ లేదనే చెప్?పలి. అక్కడ ఉన్నవాళ్లంతా కొత్త వారు కావడంతో ఆయనకు మంత్రి పదవి గ్యారంటీ అని ఆయన వర్గం నేతలు సంబరాలు చేసుకుంటున్నారు. రోజా విషయంలో మాత్రం ఎప్పటిలాగే నిరాశ పడకతప్పదేమోనన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

# డోలో ఎక్కువ వాడితే ఆ సమస్యలు తప్పవు..!

**డోలోను పిల్లలకి వేసేటప్పుడు ముఖ్యంగా జాగ్రత్త తీసుకోవాలి**

**పెద్ద వారు ఎక్కువగా ఉపయోగించడం వల్ల లో బీపీ వచ్చే అవకాశం**

**ఓ వయసు వారిలో అయితే ఏకంగా మలబద్ధకం ఏర్పడే అవకాశం**

**పేర్కొంటున్న నిపుణులు**




హైదరాబాద్ ఫిబ్రవరి 2 కరోనా వచ్చిన నాటి నుంచి ట్యాబ్లెట్ల వినియోగం బాగా ఎక్కువ అయ్యింది. మరీ ముఖ్యంగా జ్వరం తలనొప్పి జలుబు దగ్గులకు వేసుకునే మాత్రలను ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. దీంతో వీటికి మార్కెట్లో డిమాండ్ బాగా ఎక్కువ అయ్యింది. ఎంతలా అంటే వాటి పేర్లు ప్రతీ ఒక్కరికీ నోట్లో నానేంతగా..ఇటువంటి టాబ్లెట్లలో ఎక్కువ ప్రజలు కొనుగోలు చేస్తున్న టాబ్లెట్ డోలో 650. కరోనా వచ్చిన తర్వాత ఈ పేరు వినని వారంటూ ఎవరూ ఉండరు. ఇది ఎంతగా ప్రాచుర్యం పొందింది అంటే దీనిపై సోషల్ మీడియాలో ఏకంగా మీమ్స్ ఓ రేంజ్లో వెల్లువెత్తాయి. దీనికి తోడు కొవిడ్ మొదటి వేవ్ అప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని ఓ ముఖ్యమంత్రి డోలో పై చేసిన కామెంట్స్ ఎంత వైరల్ అయ్యాయో అందరికీ తెలుసు ఈ డోలో 650 ఇంత ప్రాచుర్యం పొందింది. మరలా కొవిడ్ మూడో వేవ్ లో విజృంభిస్తుంటే.. వీటికి డిమాండ్ మరలా పెరిగింది. అయితే వీటిని ఎక్కువగా ఉపయోగించడం కూడా సైడ్ ఎఫెక్ట్స్ కు దారి తీస్తుంది అని అంటున్నారు నిపుణులు. అందుకే డాక్టర్ సలహాలు పాటించి వేసుకోవాలని చెప్తున్నారు.మనం ఎడాపెడా ఉపయోగిస్తున్న డోలో 650 వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే దీనికి కేవలం డాక్టర్ సూచన మేరకు మాత్రమే ఉపయోగించడం మంచిదని అభిప్రాయపడుతున్నారు. డైరెక్ట్ గా మనమే మందుల షాప్ కి వెళ్లి తెచ్చుకుని వేసుకోవడం తగ్గించాలని చెప్తున్నారు. ఇలా చేయడం కారణంగా కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీనికి కారణం లేకపోలేదు. సాధారణ ట్యాబ్లెట్లతో పోల్చితే దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. దీని పరిమాణం కూడా పేరులో ఉన్నట్లే 650 మిల్లీ గ్రాములు ఉంటుంది. వాస్తవానికి ఇది సాధారణ డోసుతో పోల్చితే చాలా ఎక్కువ అన్నమాట. అందుకే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయని చెబుతున్నారు.డోలో విరివిగా ఉపయోగిస్తే వచ్చే ఇబ్బందులు ఏంటో తెలుసుకుందాం... డోలోను పిల్లలకి వేసేటప్పుడు ముఖ్యంగా జాగ్రత్త తీసుకోవాలి అంటున్నారు నిపుణులు. లేకపోతే వారికి కడుపులో ఒక రకమైన వికారం కలుగుతుందని చెపుతున్నారు. అంతేకాకుండా శరీరం కూడా ఆ మోతాదును తీసుకోలేదని అంటున్నారు. అందుకే చాలా మంది పిల్లలు ఈ టాబ్లెట్ వేసిన తర్వాత మత్తుగా ఉండడం తో నిద్రకు ఉపక్రమిస్తారని గుర్తు చేస్తున్నారు. పెద్ద వారిలో కూడా ఈ మాత్రలు ఎక్కువగా ఉపయోగించడం వల్ల లో బీపీ వచ్చే సమస్య ఉందని చెబుతున్నారు. దీనితో పాటు తల కూడా దిమ్ముగా ఉన్నట్లు అనిపిస్తుంటుందని మరి కొంత మందిలో నీరసం కూడా ఆవహిస్తుందని చెప్తున్నారు. ఓ వయసు వారిలో అయితే ఏకంగా మలబద్ధకం ఏర్పడే అవకాశం కూడా లేకపోలేదని నిపుణులు అంటున్నారు. అందుకే డోలో 650ని వైద్యుల సూచన మేరకు ఉపయోగించడం ఉత్తమం అని చెప్తున్నారు.

# భారత రాజ్యాంగం పై విషం కక్కేందుకు ఏకమవుతున్న కుట్రదారులు

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపణ**

కోరుట్ల ఫిబ్రవరి 02భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని విషం కక్కేందుకు ఏకమవుతున్న కేంద్ర, రాష్ట ప్రభ్యుత్వాల పోకడ చూస్తుంటేమతోన్మాద శక్తుల చేతిలో రాజకీయ నాయకులు కీలుబొమ్మలుగా మారి కుట్రలు పన్నుతున్నారని అది దేశంలో,రాష్ట్రంలో చాలా స్పష్టంగా కనిపిస్తోందని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ ఆరోపించారు. బుధవారం కోరుట్ల పట్టణంలోని తన కార్యాలయంలో ఆ సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ మాట్లాడుతూ మహానుభావుడు బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరుడికి రాజ్యాంగంలో సమానత్వ స్వేచ్ఛ, హక్కులు కల్పించాడని వ్యవస్థలన్నింటికి మూలకారణమైన రాజ్యాంగం ప్రమాదంలో వుందని దాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై దళిత బహుజనలవైన మనందరిపై వుందని అన్నారు.రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలనే ఎంతటి శక్తులనైన ఎదుర్కొవలని, చిన్న రాష్ట్రల అవశ్యకతకై అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ సిద్దించిందన్న కేసీఆర్ ఈరోజు రాజ్యాంగాన్ని ప్రక్షాళన చేయలంటున్నారంటే ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేట భాస్కర్ పేర్కొన్నారు. ఇకనైన తన వాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు.

## విద్యార్థులకు మత్తుపదార్థాల పై అవగాహన సదస్సు

కామారెడ్డి ఫిబ్రవరి 02జిల్లాలోనిబాన్స్వాడ పట్టణ కేంద్రంలోని కోన బాన్సువాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మత్తుపదార్థాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల వాడకం వల్ల బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని మత్తు పదార్థాలకు వినియోగించకూడదు అని వారికి తెలిపారు.

# మొర్రిగూడా లో మృత్యుగోష

**ముందు రూఢకోట, ఇప్పుడు మొర్రిగుడ**

**టిడిపి ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆవేదన**

అరకువేలి ఒక పక్క పసి పిల్లలు, మరో పక్క పెద్దవారు వరుసగా ప్రాణాలు పోతున్న కనీసం పట్టించుకోవడం లేదంటే గిరిజనుల ప్రాణాలకు వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు ఎంత విలువ ఇస్తున్నారో అర్థమవుతుందని ఇంకా ఎంత మంది ప్రాణాలు పోతే వీరికి రూఢకోట, మొర్రిగుడ మృత్యుగోష వినిపిస్తుందో చెప్పాలని తెలుగుదేశం ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్నుదొర ఆవేదన వ్యక్తం చేశారు. డుంబ్రిగుడ మండలం గసభ పంచాయతీ మొర్రిగుడ గ్రామంలో మృతిచెందిన పాంగి కాంగోతో కలిపి మొత్తంగా ఆరుగురు మృత్యువాత పడ్డారంటే అక్కడ పరిస్థితి ఎంత విషమంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని ఇంతకుమించి వేరే ఏమీ దీని గురించి వివరించాల్సిన అవసరం లేదని ఆయన చెప్పారు. నెల రోజుల వ్యవధిలోనే వరుసగా ఆరుగురు గిరిజనులు అనారోగ్యంతో చనిపోయారంటే వెంటనే అప్రమత్తం అవ్వాల్సిన అధికారులు, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే యథా పరిస్థితులను నెలకొల్పాల్సిన ప్రజా ప్రతినిధులు తమకు పట్టనట్టుగా ఉండడం ఇక్కడ నేతల తీరుకు ఉదాహరణ ఈ సంఘటనలే అని ఆయన వివరించారు. వైద్య సిబ్బంది సేవలందిస్తున్నా సరే చనిపోతున్నారంటే అక్కడ వారికి ప్రబలుతున్న వ్యాధిని నిర్ధారించాల్సి ఉంటుంది. అక్కడ వారు డయేరియా ఒక్క దానితోనే చనిపోతున్నారని తెలుగుదేశం భావించడం లేదని అంతుపట్టని వ్యాధి ఏదో వ్యాపించి ఉండొచ్చు లేదా, తాగునీరు సరిగ్గా లేక కూడా ఆ పరిస్థితి తలెత్తవచ్చునని అందువల్ల వెంటనే గ్రామాన్ని నిపుణులు సందర్శించి అక్కడ నీరు, భూమి, ప్రజలను పరీక్షించి ఎందుకలా చనిపోతున్నారో నిర్ధారించాల్సి ఉందని ఆయన డిమాండ్ చేశారు. ముందు మొర్రిగుడకు తాగునీటి సదుపాయం కల్పించాలివైఎస్సార్‌సీపీకి ఓట్లేస్తేనే కాస్తోకూస్తో చూస్తారా లేకపోతే చచ్చిపోయినా పట్టించుకోరా అని దొన్నుదొర విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు అయినా ఇంకా గిరిజన బిడ్డలకు తాగేందుకు స్వచ్ఛమైన నీళ్లు అందించలేకపోతున్నామంటే చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ గ్రామానికి వెంటనే తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రూఢకోటలో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు ఇదివరకు అరకు నియోజకవర్గంలోని పెదబయలు మండలం రూఢకోటలో అభం శుభం తెలియని పసిపిల్లలు చనిపోయారు ఇప్పటికీ అది సర్దుమణగలేదు దానిపై పెద్ద ఎత్తున నిరసనలు చేస్తేగాని పట్టించుకోలేదని మండిపడ్డారు.ఇప్పటికీ ఆ గ్రామంలో పసిపిల్లలు ఎందుకు చనిపోయారన్న దానిపై స్పష్టత రాలేదని అయినా ఈ గ్రామంలో చిన్నారుల మరణం గురించి పట్టించుకోలేదని విమర్శించారు అంటే ఈ ఎమ్మెల్యేకు నియోజకవర్గం గురించి పట్టదు వారి బంధువులు గ్రామ సర్పంచ్ అయినా ఆ పల్లె జనాలకు గురించి పట్టదని విమర్శించారు. వారికి వారి స్వప్రయోజనాలే ముఖ్యమని ఆయన విమర్శించారు. రూఢకోట విషయంలో అప్రమత్తంగా ఉంటే ఇప్పుడు మొర్రిగుడలో ఈ విషమ పరిస్థితి ఉద్భవించేది కాదని ఆయన తెలిపారు. ఇకనైనా నియోజకవర్గంలో అన్ని చోట్ల తాగునీటి సదుపాయం కల్పించి, సమస్యలు ఎక్కడున్నాయో వాటిని గుర్తించి ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వెంటనే మొర్రిగుడ సమస్యను పరిష్కరించి మృత్యువాతను ఆపకపోతే ఉద్యమించక తప్పదని ఆయన హెచ్చరించారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

విశాఖపట్నంవిశాఖ జిల్లా అనకాపల్లి రింగ్ రోడ్ లో ఉన్న వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్నాథ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుడివాడ అమర్ మాట్లాడుతూ అనకాపల్లిని జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞత తెలుపుతూ అనకాపల్లి ప్రజల తరఫున త్వరలో భారీ కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. అనకాపల్లి అభివృద్ధిలో భాగంగా ఐదువందల కోట్ల నిధులతో మెడికల్ కాలేజ్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, కానీ ఒక వ్యక్తి కోర్టులో పిల్ వేసి అడ్డుకోవడం చాలా బాధాకరంఅని, తక్షణం కోర్టులో ఉన్న పిల్ ఉపసంహరించుకోవాలని వ్యక్తిని వేడుకుంటున్నానుఅనీ అన్నారు. అనకాపల్లి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# పాఠశాల జాగా కబ్జా

పెందుర్తి విశాఖజిల్లా పెందుర్తిలో భూ ఆక్రమణలు శృతి మించిపోతున్నాయి.రాజకీయ పార్టీ నాయకుల దురాక్రమణ ఘటన మరువకముందే విశాఖ జిల్లా పెందుర్తి మండలం వాలిమెరక జుత్తాడ ప్రభుత్వ పాఠశాలలో ఆట స్థలం కబ్జా ఉదంతం వెలుగులోకి వచ్చింది.సుమారు ఎకరం నలభై సెంట్లు పాఠశాల ఆట స్థలం భూమిని కబ్జా చేసేందుకు కొంతమంది వ్యక్తులు ప్రయత్నించారు.దీంతో ఆట స్థలాన్ని పరిరక్షించేందుకు అఖిలపక్ష పార్టీ నాయకులు, స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు ధర్నాకు దిగారు.జుత్తాడ హై స్కూల్లో పాఠశాల ఆట స్థలాన్ని కొంతమంది కేటుగాళ్లు కబ్జా చేస్తున్నారని ఆరోపించారు.స్థానిక గ్రామ పెద్దలు తల్లిదండ్రులు, కబ్జా స్థలం లో చేరుకొని వేసిన షెడ్డు ను తొలగించారు.ఆట లాన్ని కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు తల్లిదండ్రులు తెలిపారు.భూకబ్జా కు పాల్పడిన వ్యక్తులపై కేసులు పెట్టి అధికారులు ప్రభుత్వ భూములను పరిక్షించాలని కోరారు.

# నెలరోజుల్లో మూడు హత్యలు

కర్నూలు కర్నూలు జిల్లాలో వేటకొడవళ్ల సంస్కృతి రోజురోజుకూ హెచ్చుమీరిపోతోంది. ప్రతీకారం పేరుతో ప్రత్యర్థులు హత్యలకు తెగబడుతున్నారు. జిల్లాలో నెల రోజుల వ్యవధిలో మూడు సార్లు వేటకొడవళ్లు, కత్తులతో నరికి చంపారు. జనవరి 13వ తేదీన కర్నూలు నగరంలో ఆఫీస్ నుంచి విధులు ముగించుకుని వస్తున్న విద్యుత్ ఉద్యోగిని కత్తులతో వేటాడి చంపారు. వారం రోజుల కిందట కామవరంలో చెలరేగిన గొడవలో ప్రత్యర్థులను వేటకొడవళ్లతో నరికి.. పెట్రోల్ పోసి తగలబెట్టగా.. తాజాగా కొలిమిగుండ్లలో పొలం తగాదాలో బహిర్భూమికి వెళ్తున్న వ్యక్తిని రాడ్లతో కొట్టి కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు.భూ తగాదాలో వ్యక్తిని ప్రత్యర్థులు కత్తులతో నరికి చంపిన దారుణ ఘటన కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్లలో చోటుచేసుకుంది. కొలిమిగుండ్లకి చెందిన గాండ్ల సుబ్బరామకృష్ణ, రామిశెట్టి గోపాల్‌కి భూ వివాదంలో గొడవ నడుస్తు క్రమంలో ఈ ఘోరం జరిగింది. కొలిమిగుండ్ల టౌన్‌లోని తాడిపత్రి రోడ్డులో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న సర్వే నంబర్ 395లో సుబ్బరామకృష్ణకు ఎకరా 77 సెంట్లు.. రామిశెట్టి గోపాల్ బంధువులకు రెండెకరాల పది సెంట్లు పొలం ఉంది. ఈ రెండు పొలాలు పక్కపక్కనే ఉండటంతో.. సుబ్బరామకృష్ణ తన పొలాన్ని ఆక్రమించారంటూ కోర్టును ఆశ్రయించారు.

# రైతాంగాన్ని నిరాశ పరిచిన కేంద్ర బడ్జెట్




నంద్యాల ఫిబ్రవరి 2 ( విభారె) పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్ రైతాంగాన్ని నిరాశ పరిచిందని జానో జాగో (ముస్లింల అభివృద్ధి వేదిక ) జాతీయ కార్యదర్శి సయ్యద్ మహబూబ్ బాషా దళిత గిరిజన జిల్లా అధ్యక్షుడు సోమవరపు మధు బాబు తీవ్రంగా విమర్శించారు.కేంద్ర బడ్జెట్-వ్యవసాయ రంగానికి కేటాయింపులు అంశంపై స్థానిక ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూకేంద్ర బడ్జెట్ లో వ్యవసాయ రంగాన్ని చిన్నచూపు చూశారని చెప్పారు. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు రైతులు వ్యవసాయాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధంగా ఉన్నాయన్నారు. మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకువచ్చి అన్ని పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతుధరలు పెంచాలని రైతులు కోరుతున్నా అటువంటి ప్రతిపాదనలు ఈ బడ్జెట్ లో లేవన్నారు. యాంత్రీకరణకు ప్రోత్సాహం, జీరో బడ్జెట్ ఫార్మింగ్, వంటనూనెలలో ఉత్పత్తిలో స్వయం సమృద్ధి, 2023 తృణధాన్యాల సంవత్సరం అని గొప్పగా మాటలు చెప్పి అందుకు తగిన నిధులు కేటాయింపు, ఆచరణలో అమలు వంటి ప్రతిపాదనలు ఈ బడ్జెట్లో కనిపించలేదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే విధంగా బడ్జెట్ ఉందన్నారు. కౌలు రైతుల సంక్షేమాన్ని విస్మరించారని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు తెగుళ్ళు సందర్భంగా పంటలు నష్టపోయిన సందర్భాల్లో ఇచ్చే పంటల బీమా పథకం, ఇన్ పుట్స్ సబ్సిడీల గురించి ప్రస్తావన లేదన్నారు. నదుల

అనుసంధానం గురించి గొప్పగా చెప్పి పోలవరం ప్రాజెక్టు నిధుల నిధులు కేటాయింపు పై నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. రోజు రోజుకి పెంచి వేస్తున్న ఎరువుల ధరలు తగ్గింపు, సబ్సిడీల ప్రస్తావన లేకపోవడం అన్యాయమన్నారు. వంటనూనెలు సమృద్ధి సాధించాలంటే ఆయిల్ పామ్, వేరుశెనగ, ప్రొద్దుతిరుగుడు వంటి పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి ప్రోత్సహించాలని, సబ్సిడీ పథకాలు అమలు చేయాలన్నారు. రైతాంగానికి పంట రుణాలు ఇచ్చే విధంగా మరిన్ని చర్యలు చేపట్టాలన్నారు.వ్యవసాయ రంగానికి నిధుల కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు.ఈరోజు విడుదల చేసిన బడ్జెట్ లో పేద మధ్యతరగతి వర్గాలకు వేతన జీవులకు కష్టజీవులకు నిరాశ మిగిలింది అని అన్నారుమన రాష్ట్రానికి ప్రత్యేక హోదా అన్నారు వెనుకబడిన ఉత్తరాంధ్ర రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ అన్నారు కడప ఉక్కు ఫ్యాక్టరీ అన్నారు పోలవరానికి నిధులు ఇస్తామన్నారు కానీ ఈ బడ్జెట్లో మనకు ఇచ్చిన హామీలు గురించి ఏ మాత్రం కూడా ప్రస్తావన తీసుకురాలేదుకనుక ఈ బడ్జెట్ మన రాష్ట్రానికి గాని పేద ప్రజలకు వెనుకబడిన మధ్యతరగతి వర్గానికి గాని ఉపయోగకరంగా లేదని అన్నారు.

# రివర్స్ పీఆర్సీని రద్దు చేయాలి

## సిపియం,సీపిఐ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి




నంద్యాల ఫిబ్రవరి 02 (( విభారె) ఉద్యోగ సంఘాలు,ఉపాధ్యాయ సంఘాలు,పెన్షనర్స్,ఆర్టీసీ సంఘాలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తమ తమ సమస్యల పరిష్కారం కొరకు చేస్తున్నటువంటి పోరాటానికి వామపక్ష పార్టీలుగా సంపూర్ణంగా మద్దతు తెలియజేస్తున్నాం.గత మూడు సంవత్సరాలుగా పి ఆర్సి పైన కమిటీ వేసి ఆ కమిటీ రిపోర్టు బయటపెట్టకుండా మంత్రివర్గ కమిటీ వేసి ఉద్యోగ సంఘాలు కలిసి తక్కువ ఫిట్మెంట్,హెచ్ ఆర్ ఎ తగ్గించడం ప్రయత్నం చేశారు.దీనికి ఉపాధ్యాయ సంఘాలు ఉద్యోగ సంఘాలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్నాయి.ఉద్యోగ సంఘాల పైన రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన టువంటి ఒత్తిడి పెంచాలన్నది దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఎఖీ కంటే తక్కువ ఫిట్మెంట్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. పిఆర్ సి ఐదు సంవత్సరాలకు ఓసారిఇవ్వాలి.అటువంటి హక్కును పది సంవత్సరాలుగా పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఉద్యోగ పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వం వేసిన కొత్త ఎత్తుగడగా భావించాల్సి వస్తుందని తెలిపారు.కొత్త ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఉద్యోగస్తులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ రెండు సంవత్సరాలు వాయిదా వేయవచ్చు.ఉద్యోగ సంఘాల పైన వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు తీవ్ర వ్యతిరేకతతో బయట ప్రచారం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉద్యోగులకు పిఆర్సి హక్కుగా ఉందని ఆ హక్కును సాధించడానికి వారు పోరాటం సరైందని అన్నారు.జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన హామీలు మాట తప్పిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారని అన్నారు.ఈ రౌండుటేబుల్ సమావేశానికీ సిపీయం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహ,సిపిఐ నాయకులు శ్రీనివాసులు అధ్యక్షత వహించినారు.ఈ కార్యాక్రమంలో సిపియం జిల్లా నాయకులు టి.రమేష్ కుమార్,సిపిఐ జిల్లా నాయకులు బాబా పకృద్దిన్,ఆర్టీసీ ఎంప్లాయిస్ నాయకులు జె.వెంకటేశ్వర్లు,నాఖీఃఅ నాయకులు శ్రీనివాసులు,ఆల్ మేవ రాష్ట్ర గౌరవ సలహదారులు ఆబువేస్,సిఐటీయు జిల్లా నాయకులు తోట.మద్దులు,పట్టణ కార్యదర్శి గౌస్,రైతుసంఘం నాయకులు సోమన్న,సిపియం జిల్లా నాయకులు సద్దాం హుస్సేన్,ఆవాజ్ జిల్లా కన్వీనర్ మస్తాన్ వళి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.హుస్సేన్ భాష,సాహితీస్రవంతి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి,ప్రజా సంఘాల నాయకులు లక్ష్మన్,వెంకటలింగం,శివ, అల్ఫోన్సెస్,రాంబాబు,సురేష్ తదితరులు పాల్గోన్నారు.

# కోల్డ్ స్టోరేజ్ లపై ఎఫ్ పి ఓ సంఘానికి అవగాహన సదస్సు

## హార్టికల్చర్ ఏడి



బేతంచర్ల :ఫిబ్రవరి 2 ( విభారె) : వెలుగు కార్యాలయం నందు ఎఫ్ పి ఓ సంఘానికి కోల్డ్ స్టోరేజ్ ల పై అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన హాజరైన హార్టికల్చర్ ఏడి వెంకటరమణ మాట్లాడుతూ డి ఆర్ డి ఎ హార్టికల్చర్ అనుసంధానం చేస్తూ రైతులకు కలెక్షన్ సెంటర్స్ , మినీ కలెక్షన్ సెంటర్స్, కోల్డ్ స్టోరేజ్ అలపైన అవగాహన కల్పించి వాటిని ఎలా వినియోగించుకోవాలి వాటి కోసం ఎలా సబ్సిడీ పొందాలి అంటే ఎఫ్ పి ఓ గ్రూపు సంఘం తరపున కలెక్షన్ సెంటర్ , మినీ కలెక్షన్ సెంటర్స్ , కోల్డ్ స్టోరేజ్ లలో కూరగాయలు, పండ్లు, పూలు , నిలువ చేసుకోవచ్చని వాటిలో నెలపాటు భద్రంగా ఉంచుకోవచ్చని ఆయన తెలిపారు వాటి ఖరీదు 15 లక్షలు ఉంటుందని అయితే 70% రాయితీ ఎఫ్ పి ఓ తరపున ఉంటుందని అలాగే గ్రూపుల వారికైతే 40 % రాయితీ ఉంటుందని ఆయన తెలిపారు అయితే ఎఫ్ పి ఓ వారు తనని కేటాయిస్తే వారికి నిర్మించి ఇస్తామని ఆయన తెలిపారు కావలసిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రఘువరన్ ఏ పీ ఎం లింగమయ్య జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి సీసీ కర్ణాకర్ ఎఫ్ పి ఓ బోర్డ్ మెంబర్ వెంకటేశ్వర్లు రైతులు ఎఫ్ఎం లు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ చైర్మన్ ప్రమాణ స్వీకారం

శిరివెళ్ల ఫిబ్రవరి 2 ( విభారె)) శిరివెళ్ళ మండలంలో అంగరంగ వైభవంగా శ్రీ కోదండరామ స్వామి ఆలయ చైర్మన్ మేరిగా జయ నాగిరెడ్డి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే యర్రగుంట్ల మెయిన్ బజార్ నందు ఏర్పాటు చేసిన వైఎస్సార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కి మండల రైతు సేవా ×సహకార సంఘం బ్యాంకు చైర్మన్ చిన్న నాగిరెడ్డి, సర్పంచ్ సుభాన్ అలీ, ఎం పి టి సి -1 నసీమ్ బి సలాం, మాజీ మండల ఉపాధ్యక్షులు గాజా కృష్ణరెడ్డి , ఉప సర్పంచ్ సత్తార్ ప్రతాపరెడ్డి, సత్తార్ రామిరెడ్డి,(పుల రామయ్య) గంగుల కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గుండం తిరుపతి రెడ్డి, శిరిగిరి రామిరెడ్డి (అడ్వకేట్)డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎదుర్ల నాగేశ్వరరావు× గజమాలతో సత్కరించారు. అక్కడి నుండి వీధుల గుండా పూల వర్షం కురిపిస్తూ బ్యాండ్ వాయిద్యాల మధ్య శ్రీ కోదండ రామాలయం దగ్గర కు ఊరేగింపుగా తీసుకెళ్ళారు. స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రామాలయ చైర్మన్ మేరిగా జయ నాగిరెడ్డి ప్రమాణం చేసిన అనంతరం కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయించారు. గ్రామస్తులు ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కి అర్జీలను ఇచ్చారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కిందని అన్నారు. చైర్మన్ మేరిగ జయ నాగిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే గంగుల బిజేందర్రెడ్డి ల సహాయ సహకారాలతో ఎల్లప్పుడూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు వైఎస్ఆర్ నాయకులు ఏడవ వార్డు జాంబున బోయిన తిమ్మయ్య ఆదిలక్ష్మి, అయ్యాలురీ సికిందర్,పోల సుబ్బరాయుడు, వంకాం వెంకటసుబ్బయ్య వాలంటీర్ యంబడి నాగేశ్వరరావు కార్యకర్తలు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.



# టాలీవుడ్ కి కొత్త హీరోయిన్స్ కావాలి



టాలీవుడ్ కు కొత్త హీరోయిన్స్ కావాల్సిందేనా అంటే ఇండస్ట్రీ వర్గాలు క్రేజీ మేకర్స్ ఆ అవసరం వుందని బలంగా వాదిస్తున్నారు. తెలుగులో స్టార్ హీరో సిపిమా అంటే ముందుగా వినిపిస్తున్న పేర్లు పూజా హెగ్డే సాయి పల్లవి సమంత రష్మిక మందన్న కీర్తి సురేష్ తాజాగా 'పెళ్లి సందడి' ఫేమ్ శ్రీలీల. వీళ్లు తప్ప మరో హీరోయిన్ కనిపించడం లేదు. క్రేజీ ప్రాజెక్ట్ అంటే పూజా హెగ్డే కీర్తి సురేష్ రష్మిక మందన్న తప్ప మరో హీయిన్ కి ఛాన్స్ ఇవ్వడం లేదు.అయితే స్టార్ హీరో సినిమా అంటే వీళ్లు తప్ప మరెవరూ లేరా? కనిపించడం లేదా? అనే విమర్శలు ప్రస్తుతం టాలీవుడ్ లో వినిపిస్తున్నాయి. 'బాహుబలి' తరువాత అనుష్క సినిమాలు చేయడం చాలా వరకు తగ్గించింది. ఒకటి అరా తప్ప చేయడం లేదు. నయనతార తమిళ ఇండస్ట్రీకే పరిమితమైంది. తెలుగులో ఇక తప్పదు అనుకున్న ప్రాజెక్ట్ లు మాత్రమే చేస్తోంది.ఇక సమంత గురించి చెప్పాలంటే ఇప్పుడున్న హీరోయిన్ లలో సమంత బిజీగా వుంది. 'శాకుంతలం' పూర్తి చేసిన సామ్ వెంటనే 'యశోద'లో నటిస్తోంది. మరి కొన్ని చిత్రాలకు సంబందించిన టాక్స్ నడుస్తున్నాయి. ఎన్టీఆర్ చిత్రంలో సమంత నటించే ఆవకాశం వుందనే వార్తలు వినిపిస్తున్నాయి. తమన్నా ఇప్పటికీ లైన్ లోనే వున్నా ప్రత్యేక గీతాలకే పరిమితం అవుతోంది. ఔట్ డేటెడ్ కావడంతో ఆమెకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు.ఇక రకుల్ గురించి చెప్పాలంటే ఫామ్ కోల్పోయింది. ఇంత వరకు ఆమె చేసిన చిత్రాలేవీ పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. 'మహానటి' తరువాత వరుస క్రేజీ చిత్రాలతో దూసుకుపోతుంది అనుకున్న కీర్తి సురేష్ మళ్లీ వరుసగా లేడీ ఓరియెంటెడ్ చిత్రాలని అంగీకరించి తప్పుల మీద తప్పులు చేస్తూ వస్తోంది. దాంతో ఆమెకు వరుస ఫ్లాపులు ఎదురవుతున్నాయి.దీని వల్ల టాలీవుడ్ ప్రేక్షకులు కొత్త ముఖాల కోసం ఎదురుచూస్తున్నారు. పాత వాళ్లంతా బోర్ కొట్టేయడంతో కొత్త హీరోయిన్ ల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే మేకర్స్ కి మాత్రం పాత వాళ్లే తప్ప కొత్త ముఖాలు కనిపించడం లేదు. 'గని'తో సయీ మంజ్రేకర్ 'ఖిలాడీ'తో మీనాక్షి చౌదరి టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్నారు. వీరైనా టాలీవుడ్ లో పుంజుకుంటారేమో చూడాలి.


# మహేష్ బాబుతో 'అల్లూరి సీతారామరాజు' రీమేక్?

తాను హీరోగా మారడానికి 'అల్లూరి సీతారామరాజు' కారణమని తన తండ్రే తనకు ఈ విషయంలో స్ఫూర్తిగా రిలిచారని గతంలో ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు సూపర్ స్టార్ మహేష్. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో తనకు హీరో గా స్ఫూర్తి నిచ్చిన 'అల్లూరి సీతారామరాజు' పాత్రలో నటించడానికి మహేష్ బాబు రెడీ అవుతున్నారా? అంటే టాలీవుడ్ వర్గాలు అవుననే సమాధానం చెబుతున్నాయి.సూపర్ స్టార్ కృష్ణ కెరీర్లో 'అల్లూరి సీతారామరాజు'కు ప్రత్యేకత వుంది. ఆయన సినిమాల్లో ఇప్పటికీ ఎప్పటికీ చెప్పుకోదగ్గ సినిమాగా ఈ చిత్రానికి పత్యేక స్థానం వుంది. 1970 మే 1న విడుదలై ఈ చిత్రం అల్లూరి సీతారామరాజు జీవిత కథ ఆధారంగా తెరకెక్కింది. వి. రామచంద్రరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రం పలు రికార్డుల్ని నమోదు చేసింది. దక్షిణాదిలో తొలి సినిమా స్కోప్ మూవీగా రికార్డుని నెలకొల్పింది. ముందు ఈ సినిమాని శోభన్ బాబుతో చేయాలని నిర్మాత డి.ఎల్ . నారాయణ స్టోరీని సిద్ధం చేయించారు. కానీ సెట్స్ పైకి రాకుండానే మధ్య లో ఈ మూవీ ఆగిపోవడంతో ఆ కథని సూపర్ స్టార్ కృష్ణకు అప్పగించారట.పద్మాలయ స్టూడియోస్ వంటి సొంత నిర్మాణ సంస్థ వుండటంతో దీన్ని కృష్ణ ఎలాగైనా తెరపైకి తీసుకొస్తారని భావించిన డి.ఎల్. నారాయణ అల్లూరి కథని కృష్ణకు అప్పగించారట. అలా శోభన్ బాబు చేయాల్సిన 'అల్లూరి సీతారామరాజు' చిత్రాన్ని కృష్ణ చేశారు. ఈ సినిమా కోసం శ్రీశ్రీ రాసిన 'తెలుగు వీర లేవరా..' పాటకు నేషనల్ అవార్డు దక్కింది. అంతే కాకుండా అప్పటి వరకు వున్న చిత్రాల్లో హయ్యెస్ట్ గ్రాసర్ గా ఈ మూవీ నిలిచింది. చాలా వరకు అవుట్ డోర్ లో చిత్రీకరించిన సన్నివేశాల కోసం హీరో కృష్ణ చాలా శ్రమించాల్సి వచ్చిందట.ఇలా చాలా ప్రత్యేకతలతో రూపొంది కృష్ణ కెరీర్ లోనూ మరపురాని చిత్రంగా నిలిచిన ఈ సినిమాని రీమేక్ చేయాలనే ఆలోచనలో మహేష్ బాబు వున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. 'బాహుబలి' తరువాత మన సినిమా స్థాయి మార్కెట్ పెరగడంతో ప్రస్తుతం అంతా పాన్ ఇండియా స్థాయి చిత్రాల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో తాను హీరోగా మారడానికి స్ఫూర్తిగా నిలిచిన సినిమాని రీమేక్ చేయాలని మహేష్ భావిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.టాలీవుడ్ లో ప్రభాస్ అల్లు అర్జున్ ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ లు గా మారిపోయారు. 'లైగర్'తో విజయ్ దేవరకొండ పాన్ ఇండియా స్థాయి హీరోగా మారబోతున్నారు. ఈ నేపథ్యంలో 'అల్లూరి సీతారామరాజు' రీమేక్ తో పాన్ ఇండియా లెవెల్లో పేరు తెచ్చుకోవాలని మహేష్ భారీ ఆలోచనతో వున్నట్టుగా చెబుతున్నారు. తండ్రి కృష్ణకు జీవితకాలం గుర్తుండిపోయే సినిమాగా నిలిచిన 'అల్లూరి సీతారామరాజు' ని రీమేక్ చేసి ఆ మ్యాజిక్ మరోసారి రిపీట్ చేయాలని భావిస్తున్నారట. దీన్ని రాజమౌళి డైరెక్ట్ చేస్తారా? లేక మరో డైరెక్టర్ తో వెళతారా అన్నది తెలియాల్సి వుంది.



# యంగ్ హీరో ఎందుకిలా విఫలం అవుతున్నారు?

టాలీవుడ్ లో హిట్టు వుంటేనే విలువ.. అది చేయి జారిందో దాన్ని అందిపుచ్చుకోవడానికి ఇక్కడ పాట్లు పడాల్సిందే. ఇప్పుడు మన టాలీవుడ్ హీరో శర్వానంద్ అదే చేస్తున్నారు. గత కొంత కాలంగా ఆయన ఏది పట్టుకున్నా భగ్గుమంటోంది. ఎన్ని ప్రయోగాలు చేసినా పెద్దగా ఫలించడం లేదు. ఆయన హిట్టు మాట విని దాదాపు నాలుగేళ్లవుతోంది. 'మహానుభావుడు' తరువాత ఆయన హిట్టుమాట విన లేదు. నటుడిగా మంచి పేరున్నా ఆయనని సక్సెస్ లు మాత్రం వరించడం లేదు.అయన కొత్త బాట పట్టాస్తాయని అంగీకరించిన చిత్రాలు చాలా వరకు వరుసగా శర్వాకు ఫ్లాపుల్ని అందించాయి. రీసెంట్ గా చేసిన 'మహా సముద్రం' కూడా ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. దీంతో శర్వా ఖాతాలో మరో ఫ్లాప్ చేరింది. ముందు ఈ స్క్రిప్ట్ ని కొంత మంది హీరోలు రిజెక్ట్ చేశారు. చివరికి ఆ కథకు శర్వానంద్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే.శర్వా గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్ని సొంతం చేసుకుంటుండటానికి ప్రధాన కారణం ఆయన ఎంచుకుంటున్న కథలే. సరైన కథని చూస్ చేసుకోకపోవడంవల్లే శర్వా వరుస ఫ్లాపులతో వెనకబడుతున్నారు. ప్రస్తుతం ఆయన వరుస ఫ్లాపుల్పి ఎదుర్కొంటుండటంతో ఆయన ఫ్యాన్స్ 'ప్రస్థానం' లాంటి కథ చేస్తే చూడాలని వుందంటున్నారు.పొలిటికల్ డ్రామా అయితే శర్వాకు బాగా సూటవుతుందని మంచి పొలిటికల్ థ్రిల్లర్ చేస్తే బాగుంటుందని ఫ్యాన్స్ భావిస్తున్నారని తెలుస్తోంది. మరి శర్వా ఆలోచన ఎలా వుందో చూడాలి. ప్రస్తుతం శర్వానంద్ 'ఆడవాళ్లు మీకు జోహార్లు' 'ఒకే ఒక జీవితం' చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ రెండూ భిన్నమైన కథలతో రూపొందుతున్నాయి. ఇందలో 'ఆడవాళు మీకు జోహార్లు' ఫిబ్రవరి 25న విడుదలకు సిద్ధమవుతుండగా 'ఒకే ఒక జీవితం' కూడా ఫిబ్రవరిలోనే రిలీజ్ కు రెడీ అవుతోంది.



# క్యాచ్ డ్రాప్ చేసినందుకు.. ఎంతగా ఏడ్చానో.. రెండ్రోజులు నిద్రపోలేదు.. నా భార్య కంగారుపడింది.. ఆ తర్వాత



టీ20 ప్రపంచకప్-2021 టోర్నీలో సూపర్ 12 దశలో అద్భుత విజయాలు సాధించిన పాకిస్తాన్‌కు ఆస్ట్రేలియా గట్టి షాకిచ్చిన సంగతి తెలిసిందే. ఐదింటికి ఐదు మ్యాచ్‌లు గెలిచి అజేయంగా నిలిచిన బాబర్ ఆజమ్ బృందం... రెండో సెమీ ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి ఇంటి బాట పట్టింది. 5 వికెట్ల తేడాతో పరాజయం పాలై ఫైనల్ చేరకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ముఖ్యంగా మార్కస్ స్టొయినిస్(40 పరుగులు), మాథ్యూ వేడ్(41 పరుగులు) మెరుపు ఇన్నింగ్స్‌తో పాకిస్తాన్‌కు చుక్కలు చూపించారు. ఇక షాహిన్ అఫ్రిది బౌలింగ్‌లో వేడ్ ఇచ్చిన క్యాచ్‌ను... హసన్ అలీ మిస్ చేయగా.. దొరికిన లైఫ్‌ను అతడు సద్వినియోగం చేసుకున్నాడు. వరుసగా మూడు సిక్సర్లు బాది ఇంకో ఓవర్ మిగిలి ఉండగానే కంగారూలను గెలిపించాడు. దీంతో హసన్ అలీ తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోలింగ్‌కు గురయ్యాడు. అతడి భార్యను ఉద్దేశించి కూడా కొంతమంది నీచపు కామెంట్లు చేశారు.ఈ విషయంపై తాజాగా స్పందించిన హసన్ అలీ తనకు ఎదురైన చేదు అనుభవాల గురించి పంచుకున్నాడు. క్రికెట్ పాకిస్తాన్‌తో మాట్లాడిన అతడు... "నా కెరీర్‌లో అది అత్యంత కఠిన సమయం. ఆ మ్యాచ్ ఫలితాన్ని అస్సలు మర్చిపోలేకపోయాను. ఇప్పటి వరకు ఎవరితోనూ పంచుకోని విషయాన్ని ఇప్పుడు బయటపెడుతున్నా. ఆ రోజు మ్యాచ్ తర్వాత రెండు రోజుల పాటు నేను నిద్రపోలేదు. ఏడ్చాను. నా భార్య చాలా కంగారుపడింది. టెన్షన్‌కు గురైంది. నేను ఏమైపోతానో అని భయపడింది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190